నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 22-3-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 202 | పేజీలు: 4 | వెల: రూ.1/-

గోవాలో కరోనా నిరోధక చర్యలు

144 సెక్షన్ విధిస్తూ ఆదేశాలు

పనాజీ,మార్చి21(ఆర్ఎన్ఎ): ప్రాణాంతక మహమ్మారి కొవిడ్-19 వ్యాప్తిపై భయాందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో గోవా ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టడంలో భాగంగా... తక్షణమే సెక్షన్ 144 విధిస్తున్నట్టు రాష్ట్ర ఆరోగ్య మంత్రి విశ్వజిత్ రానే పేర్కొన్నారు. దీంతో పాటు నిత్యావసర సరుకుల సరఫరా మినహా శనివారం అర్ధరాత్రి నుంచి అంతర్రాష్ట్ర రవాణాపై నిషేధం విధిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ప్రయివేటు వాహనాల్లో వచ్చే ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే రాష్ట్రంలోకి అనుమతిస్తామని మంత్రి రానే పేర్కొన్నారు. గోవా పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో పలువురు కరోనా వైరస్ బారిన పడినట్టు తేలడంతో ఇక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ప్రయివేటు పార్టీలు, వివాహాలు నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. గోవా మెడికల్ కాలేజీ ఆస్పత్రిలోకి పర్యాటకులు రాకుండా ఆంక్షలు విధించినట్టు రానే పేర్కొన్నారు. కాగా కరోనా వైరస్ లక్షణాలతో ఆస్పత్రికి వచ్చిన రోగిని చేర్చుకునేందుకు నిరాకరించిన ఓ ప్రయివేటు ఆస్పత్రికి షోకాజ్ నోటీసులు జారీచేస్తామని ఆయన తెలిపారు. కాగా విదేశీ పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చే గోవాలో ఇప్పటివరకు ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాకపోవడం విశేషం.

కరోనాపై యుద్ధానికి సిద్ధం అవుతున్న కేంద్రం

నిబంధనలు ఉల్లింఘిస్తే కఠిన చర్యలకు రంగం సిద్ధం

న్యూఢిల్లీ,మార్చి21(ఆర్ఎన్ఎ): దేశంలో కరోనా వైరస్ కేసుల సంఖ్య 271కు పెరగడంతో ఈ వ్యాధిని నియంత్రించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కొన్ని కఠినమైన చర్యలకు సిద్ధమైంది. గృహనిర్బంధ ప్రోటోకాల్‌ను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఓ రిపోర్టు ప్రకారం ఉత్తర్వులు ఉల్లంఘిస్తే 6 నెలల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చని తెలిపింది. ఈ నిబంధనలను ధిక్కరించే వారిపై కఠిన చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఉందని తెలిపింది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు మాట్లాడుతూ, ప్రజలు గృహ నిర్బంధాన్ని పాటించకపోతే ... కఠినమైన చట్ట నియమాలను పాటించేలా రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. ప్రాణాంతక వ్యాధి కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండటానికి, సామాజిక దూరాన్ని పాటించడం చాలా ముఖ్యం అని అధికారి తెలిపారు. ఒకవేళ నిబంధనలు అతిక్రమిస్తే అంటు వ్యాధుల వ్యాధుల చట్టంలోని సెక్షన్ 10, విపత్తు నిర్వహణ చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం.. 6 నెలల జైలు శిక్ష లేదా 1000 రూపాయల జరిమానా లేదా రెండూ విధించే హక్కు రాష్ట్రాలకు ఉంది. కరోనా వైరస్ సోకిన దేశాలను నుంచి స్వదేశానికి వచ్చిన తర్వాత క్వారంటైన్ వార్డుల నుంచి పారిపోవ డంతోపాటు స్వీయ నిర్బంధంలోకి వెళ్ళని కేసుల నేపథ్యంలో ఈ నిబంధనలు మళ్లీ తెరపైకి వచ్చాయి. కరోనా వైరస్ పై పోరాటానికి ప్రతి ఒక్కరు సామాజిక దూరం పాటించాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ లూవ్ అగర్వాల్ శుక్రవారం మీడియాతో అన్నారు. ఏదైనా సందేహం ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1075 కాల్ చేయాలని కోరారు.

రైలు ప్రయాణాలు రద్దు చేసుకోవాలి

ప్రాణాంతక వైరస్ కరోనావిస్తరిస్తున్న నేపథ్యంలో రైల్వే శాఖ అప్రమత్తమవుతోంది. ఇప్పటికే పలు రైళ్లను రద్దు చేసింది. అంతేకాదు రైల్వే ప్రయాణాన్ని కొన్ని రోజులు వాయిదా వేసుకోవాల్సిందిగా రైల్వే మంత్రిత్వ శాఖ కోరుతోంది. ఇటీవలి కాలంలో రైళ్లలో కరోనా పాజిటివ్ రోగులు, అనుమానితులను గుర్తించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. రైళ్ళలో కోవిడ్-19 (కరోనా వైరస్) సోకిన కొన్ని కేసులను గుర్తిం చామని, ఇది రైలు ప్రయాణాన్ని ప్రమాద కరంగా చేస్తుందని రైల్వే శాఖ ప్రకటించింది. మీ సహ ప్రయాణీకుడికి కరోనావైరస్ ఉ ంటే మీరు కూడా వ్యాధి బారిన పడే అవకాశం ఉన్నందున రైలు ప్రయాణానికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తోంది. అన్ని ప్రయాణాలను వాయిదా వేయండి. .తద్వారా మిమ్మల్ని, మీ ప్రియమైన వారిని సురక్షితంగా ఉంచుకోండని సూచిస్తూ రైల్వేమంత్రిత్వ శాఖ ట్వీట్ చేసింది.

రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులను క్షుణ్ణంగా పరీక్షిస్తున్న సిబ్బంది.

ఛత్తీస్‌ఘడ్‌లో స్వల్ప భూకంపం

రాయ్‌పూర్,మార్చి21(ఆర్ఎన్ఎ): ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, సుక్మా జిల్లాల్లో ఈ ఉదయం 11.15 గంటలకు భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.2గా నమోదైంది. జగదల్‌పూర్‌కు ఆగ్నేయంగా 34 కిలోమీటర్ల దూరంలో ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భూకంపం కేంద్రీకృతమైంది. ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు పేర్కొన్నారు.

ప్రభుత్వ సలహాలు పాటించండి

ఇంటినుంచి బయటకు రావద్దు: తలసాని

హైదరాబాద్,మార్చి20(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పిలుపునిచ్చారు. కరోనా వైరస్ వ్యాప్తి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరిం చాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు తీసుకుంటోందని అన్నారు. ప్రజలు గుంపులుగా ఉండొద్దన్నారు. వృద్ధులు, చిన్నారులు ఇండ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. కరోనా నివారణ చర్యలపై అవగాహన పెంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే వైద్యుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. అత్యవసరమైతే తమ వ్యక్తిగత సిబ్బందికి కానీ, తమ కార్యాల యానికి ఫోన్‌చేసి సమస్యలు తెలియజ ేయాలని మంత్రి తలసాని విజ్ఞప్తి చేశారు.

ప్రజలు కరోనా జాగ్రత్తలు తీసుకోవాలి

స్వీయ నియంత్రణ పాటించాలి: గవర్నర్

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌పై రాష్ట్ర ప్రజలతెలంగాణ గవర్నర్ తమిళిసై పలు సూచనలు చేశారు. కరోనాపై బయోలాజికల్ వార్ చేయాలని, సెల్ఫ్ ప్రొటెక్షన్- బెస్ట్ ప్రొటెక్షన్ అని గవర్నర్ తమిళిసై తెలిపారు. జలుబు, దగ్గు, టెంపరేచర్ ఎక్కువగా ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఇళ్లలోంచి వృద్ధులు, పిల్లలను బయటకు రానివ్వకం తడని, ప్రతి ఒక్కరు శానిటేషన్ చేసుకోవ ాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కుంటే చాలు అని గవర్నర్ తమిళిసై తెలిపారు. కరోనాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుం టున్నాయని, జనతా కర్ఫ్యూను రాజ్‌భవన్ కూడా పాటిస్తుందని గవర్నర్ చెప్పారు. ముందు జాగ్రత్త చర్యలతోనే కరోనా వైరస్ ప్రబలకుండా అరికట్టగలమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తెలిపారు. పౌరులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు సహకరించాలి. విదేశాల నుంచి వచ్చిన వారు వైద్య పరీక్షలు చేయించు కోవాలి. ప్రజలంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఆదివారం నాడు రాజ్‌భవన ్‌లో కూడా జనతా కర్ఫ్యూ నిర్వహిస్తున్నాం. రాజ్‌భవన్‌లో థర్మల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేశాం. ఇతర దేశాల నుంచి వచ్చిన వారికి కరోనా సోకింది. తెలంగాణలో ఎవరికీ కరోనా లేదు. కరోనాపై అవగాహన కార్యక్ర మా లు నిర్వహించాలనిగవర్నర్ సూచించారు.

ఏసీల వినియోగాన్ని తగ్గించండి.. మహారాష్ట్ర ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 21త: కరోనా వ్యాప్తి నేపథ్యంలో.. మహారాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఏసీల వినియోగాన్ని తగ్గించుకోవాలంటూ ఇవాళ సూచించింది. కోవిడ్19 నేపథ్యంలో ఈ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి రాజేశ్ తోప్ తెలిపా రు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఏసీల వినియోగాన్ని తగ్గించాలంటూ తమ సూచ నల్లో పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. ఏసీ డక్ట్స్, వెంట్స్ నుంచి వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎయిర్ కండీషన్డ్ రూముల్లో వైరస్ ఎక్కువ సమయం సజీవంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అందుకే గవర్నమెంట్, ప్రైవేటు ఆఫీసుల్లో ఏసీల వినియోగాన్ని పరిమితం చేయాలని ప్రభుత్వం తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఏసీలకు బదులుగా ఫ్యాన్లను ఎక్కువ వాడ ్‌డం బెటర్. గాలిలో ఉన్న వైరస్ త్వరగా సెటిల్ కావాలంటే, ఆ గాలి ఎక్కువ డిస్టర్బ్ కావాల్సి ఉంటుంది. అయితే ఏసీ వల్ల గాలి కదలిక అంతగా ఉండదు. అందుకే ఎక్కువగా ఫ్యాన్లు వినియోగించడం ఉ త్తమం.

రాష్ట్రంలో 24 గంటలపాటు జనతా కర్ఫ్యూ : సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 21: తెలంగాణలో 24 గంటల పాటు జనతా కర్ఫ్యూ పాటిద్దామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఇచ్చిన రేపటి జనతా కర్ఫ్యూ పిలుపు నేపథ్యంలో రాష్ట్ర ప్రజలనుద్దేశించి సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జనతా కర్ఫ్యూని 12 గంటలు కాకుండా 24 గంట లు పాటించి దేశానికే ఆదర్శంగా నిలుం ్దామన్నారు. రేపు ఉదయం 6 గంటల నుం చి ఎల్లుండి ఉదయం 6 గంటల వరకు 24 గంటలపాటు జనతా కర్ఫ్యూను పాటి ద్దామన్నారు. కరోనా వైరస్ దేశంలో ఎవరిని ఏం చేసినా తెలంగాణవాళ్లను ఏం చేయ లేకపోయిందనేలా మసులుకు ందామన్నారు. రాష్ట్రంలో రేపు అత్యవసర సేవల సిబ్బంది మాత్రమే పనిచేయనున్నట్లు తెలిపారు. మిగ తా వారంతా ఎవరికి వారే స్వచ్ఛందంగా బంద్ పాటించాలన్నారు. ఇది ఒక కఠిన సమయమని, సంకట స్థితి అని, స్వయం నియంత్రణ పాటించాలన్నారు. అందరం కలిసి పాటిస్తే తప్ప ఇది సాధ్యం కాదన్నారు. స్వీయ నియంత్రణ మనల్ని కాపాడుతద న్నారు. మన కోసం, మన కుటుంబం కోసం, మన రాష్ట్రం కోసం, మన దేశం కోసం, మన ప్రపంచం కోసం అందరం కలిసి జనతా కర్ఫ్యూలో స్వచ్ఛందంగా పాల్గొందామన్నారు. ఎక్కడైతే నియంత్రణ పాటించలేదో వైరస్ అక్కడ బాగా విస్తరించి ందన్నారు. ఎవరికివారే స్వీయ నియంత్రణ పాటిస్తే రాష్ట్రానికి, దేశానికి సేవ చేసినట్లేనని సీఎం అన్నారు. వైరస్ ఎక్కువగా 60 ఏండ్ల పైబడిన వాళ్లు, 10 ఏండ్ల లోపు పిల్లలకు ప్రాణాంతకంగా ఉంటున్న నేపథ్యంలో వారిని బయటకు రాకుండా చూసుకోవ ాలన్నారు. వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించాలన్నారు. ఆర్టీసీ బస్సులు రేపు వంద శాతం బంద్ పాటిస్తున్నాయన్నారు. ఎమర్జెన్సీ కోసం మాత్రం ప్రతి డిపోలో ఐదు బస్సులు, 10 మంది సిబ్బందిని సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల బస్సులను సైతం సరిహద్దులోనే ఆపివేస్తామన్నారు. మెట్రో రైళ్లు రేపు బంద్ పాటిస్తున్నట్లు అధికారులు ఇప్పటికే తెలి పారన్నారు. కాగా అత్యవసర సేవలకుగాను ఐదు రైళ్లను సిబ్బందితో సహా రెడీగా ఉ ంచుతున్నట్లు వెల్లడించారు. మహారాష్ట్రలో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో మహారాష్ట్ర సరిహద్దులను మూసివేసే ఆలోచన కూడా చేస్తున్నట్లు సీఎం తెలిపారు.

నేటి జనతా కర్ఫ్యూతో రవాణా నిలిపివేత

ఇంటికే పరిమితం అయ్యేలా చర్యలు

ఆర్టీసీ, మెట్రో సర్వీసులకు బ్రేక్

ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని కెటిఆర్ పిలుపు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్రమంతా జనతా కర్ఫ్యూకు సిద్ధమయ్యింది. ఆదివారం జనసంచారం లేకుండా చర్యలు తీసుకుం టున్నారు. రవాణా వ్యవస్థను బంద్ చేశారు. మెట్రో సర్వీసులను నిలిపివేశారు. ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. ప్రజలు ఇంటికే పరిమితం కావాలని పిలుపునిచ్చారు. కరోనాపై పోరాటంలో పౌరులు దయచేసి ప్రభుత్వ సూచనలు పాటించా ల్సిందిగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కరోనాపై మంత్రి కేటీఆర్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ.. సామాజిక దూరం, వ్యక్తిగత నిర్బంధం, వ్యక్తిగత నియమాలను పౌరులు తప్పనిసరిగా పాటించాల్సిందిగా సూచించారు. తక్షణం స్పందించి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్న హాంకాంగ్, సింగపూర్, జపాన్‌లు కరోనాను సమర్థవంతంగా ఎదుర్కొంట ుండగా ఇటలీ, యూఎస్, ఇతర దేశాలు ఏ విధంగా అల్లాడిపోతున్నాయో చూస్తున్నా మని మంత్రి పేర్కొన్నారు. కావునా ప్రభుత్వం సూచనలు పాటించి సురక్షితంగా ఉండాల్సిందిగా కేటీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర - తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. కామారెడ్డి జిల్లాలోని మద్నూర్ వద్ద పోలీసులు, వైద్యాధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహారాష్ట్ర నుంచి రాకపోకలు సాగిస్తున్న వారిని నిశితంగా పరిశీలించి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల వివరాలను కూడా పోలీసులు సేకరిస్తున్నారు. కరోనా నియంత్రణకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ప్రతి చెక్‌పోస్టు వద్ద రవాణా శాఖ నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని నియమించారు. రెవెన్యూ, పోలీసు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది అక్కడే ఉండి విధులు నిర్వర్తిస్తున్నారు.

కరీంనగర్ పరిస్థితులపై ఆరా

ముఖ్యమంత్రి కరోనా పరిస్థితిపై కరీంనగర్‌లో జరుగుతున్న వైద్య ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్లను ఆరా తీస్తున్నారు. వారు కూడా కరీంనగర్‌లో జరుగుతున్న ఏర్పాట్ల విషయంలో సిఎంకు భరోసానివ్వడమే కాకుండా తాజా పరిస్థితులను వెల్లడిస్తునా న్నారు. దేశవ్యాప్తంగా ప్రబలుతున్న కరోనా వైరస్‌ను అరికట్టడంలో ముందంజలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమై కరోనాను ఎక్కడికక్కడ కట్టడి చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రజల్లో మరింత భరోసాని నింపేందుకు స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కరీంనగర్ పర్యటనకు పూనుకున్నారు. కాగా, ప్రస్తుత పరిస్థితుల్లో సిఎం పర్యటన వల్ల అక్కడ భారీ స్థాయిలో జరుగుతున్న స్క్రీనింగ్, వైద్య ఏర్పాట్లకు అసౌకర్యం కలుగకుండా ఉండాలని కరీంనగర్ జిల్లా యంత్రాగం, వైద్యశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచనల మేరకు శనివారం సిఎం తలపెట్టిన కరీంనగర్ పర్యటన వాయ ిదాపడింది.

నేడు హైదరాబాద్ మెట్రో రైలు సేవలు బంద్

జనతా కర్ఫ్యూలో భాగంగా రేపు మెట్రో రైలు సేవలు నిలిపివేయాలని హైదం ్‌బాద్ మెట్రో రైల్ అధికారులు నిర్ణయి ంచారు. కరోనా వ్యాప్తిని నిరోధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటికే ప్రయాణికులకు ఈ సంస్థ అవగాహన కల్పిస్తోంది. మరోవైపు దిల్లీ మెట్రో సేవలను సైతం నిలిపివేస్తున్నట్టు నిన్న ఆ సంస్థ ప్రకటించిన విషయం తెలిసిందే. ÷-రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ఆదివారం జనతా కర్ఫ్యూ పాటించాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. ప్రధాని పిలుపుమేరకు జనతా కర్ఫ్యూను విజయవంతం చేసేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి.

తెలంగాణలో మరో మహిళకు కరోనా.. 21కి చేరిన కేసుల సంఖ్య

హైదరాబాద్, మార్చి 21:తెలంగాణ ప్రభుత్వం కరోనా వైరస్‌ను నిర్మూలించేందకు అన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ చాప కింద నీరులా కేసుల సంఖ్య మాత్రం నిదానంగా పెరుగుతూనే ఉన్నది. తాజాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 21కి చేరింది.

కేపీహెచ్‌బీ కాలనీలోని ఫేజ్-2కు చెందిన ఓ మహిళకు శనివారం నిర్వహించిన పరీక్షల్లో కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆమెను గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ సెంటర్‌కు తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. కరోనా సోకిన మహిళతోపాటు ఆ ఇంట్లో ఉన్న మరో ఇద్దరికి కూడా కరోనా ఉందేమోనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, సదరు మహిళ సోదరుడు ఇటీవలే యూకే నుంచి వచ్చినట్లు తెలిసింది.

భూముల ధరలకు రెక్కలు

దళితులకు అమలు కానీ భూపంపణీ

మెదక్,మార్చి21(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో ఆకాశాన్నంటిన భూముల ధరలతో భూ సేకరణ సాధ్యపడడం లేదు. దీంతో దళితులకు భూ పంపిణీ పథకం ముందుకు సాగడం లేదు. ఈ పథకం కింద భూమిలేని దళితులకు మూడెకరాల భూమిని ప్రభుత్వం అందించాలనుకున్నా అడ్డంకులు వస్తున్నాయని అధికారులు అంటున్నారు. లబ్దిదారులకు భూమిని పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తుల నుంచి ఎకరాకు రూ.2లక్షల నుంచి రూ.7లక్షల ఖర్చు చేసి భూమిని కొనుగోలు చేస్తోంది. కానీ జిల్లాలో ఆరేళ్లలో కేవలం 175మంది లబ్దిదారులకు 374 ఎకరాలను పంపిణీ చేశారు. అనేక మండలాల్లో ఈ పథకం ఇప్పటికీ ఆరంభానికి నోచుకోలేదు. రియల్‌ఎస్టేట్ వ్యాపారం ప్రభావంతో జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రభుత్వ ధరకు, మార్కెట్ రేటుకు వ్యత్యాసం ఉండడంతో భూములను విక్రయించడానికి రైతులు ముందుకు రావడంలేదు. చోటామోటా రాజకీయ నేతలు భూములను కొనుగోలు చేసి ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. రైతులు భూములను విక్రయించడానికి సిద్ధంగా ఉన్నా ధరమాత్రం గిట్టుబాటు కావడంలేదు. ప్రస్తుతం జిల్లాలో రూ.7లక్షలకు ఎకరా భూమి దొరకడం లేదు. గ్రామాల్లో సైతం రూ.10లక్షలకు పైనే ధర పలుకుతోంది. మండల కేంద్రాల్లో ఎకరా రూ.30లక్షలు, రహదారుల పక్కన కోటి రూపాయలకు విక్రయాలు జరుగుతు న్నాయి. దళితులకు భూ పంపిణీ కోసం కృషి చేస్తున్నా భూముల అలభ్యత కారణంగా సాధ్యం కావడం లేదని అధికారులు అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భూములు విక్రయించడానికి ఎవరూ ముందుకు రావడంలేదన్నారు.

ఉమామహేశ్వరాలయం మూసివేత

నాగర్ కర్నూల్,మార్చి21(ఆర్ఎన్ఎ): తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం ఉ త్తర ద్వారం అయినటువంటి శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో భక్తులకు దర్శనం నిలిపివేశారు. కరోనా వైరస్ ను నియంత్రించడం ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో ఉమా మహేశ్వర ఆలయంలో 21వ తేదీ నుంచి 31 వరకు భక్తులకు దర్శనం నిలిపి వేస్తున్నట్లు అర్చకులు ప్రకటించారు. కావున భక్తులు సహకరించి ఆలయం దర్శనం కోసం వచ్చే భక్తులు వాయిదా వేసుకోవాలని కోరారు. ఆలయంలో నిత్య పూజలు అర్చకులు నిర్వహిస్తారు.

సాదాసీదాగా ఉగాది,శ్రీరామనవమి ఉత్సవాలు

సిఎం కెసిఆర్ ఆదేశాలతో సమీక్షించిన మంత్రి

లైవ్ టెలికాస్ట్‌లో పంచాంగం..

డోర్ డెలివరీ ద్వారా రాములోరి తలంబ్రాలు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): ఉగాది వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం అనాదిగా వస్తుందని, అయితే ప్రాణాంతక కరోన వైరస్ కట్టడి ముందస్తు చర్యల్లో భాగంగా ఈ ఏడాది ఉగాది వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. భద్రాద్రిలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు కూడా భక్తులకు అనుమతి లేదన్నారు. ఉగాది పంచాంగ శ్రవణం, శ్రీరామనవమి వేడుకలు, ఆలయాల్లో వేడుకలను నిర్వహించవద్దని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ఆదేశించిన నేపథ్యంలో ఎటువంటి ఆడంబరాలకు తావు లేకుండా పంచాంగ శ్రవణం, శ్రీరామనవమి ఉ త్సవాలను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెల 25 ఉగాది పర్వదినాన్ని దర్శనాల రద్దుపై మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శనివారం దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కేవీ. రమణాచారితో కలిసి సమీక్ష నిర్వహిం చారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. కరోనా వైరస్ విస్తరిస్తున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా సీఎం కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు, ఆలయాల్లో దర్శనాలను రద్దు చేశామన్నారు. కరోనా వ్యాప్తి దృష్ట్యా ఉ గాది వేడుకలతో పాటు శ్రీరామనవమి పురస్కరించుకుని దేవాదాయశాఖ కార్యాలయంలోనే ఉదయం 10 గంటలకు పంచాంగ శ్రవణ కార్యక్రమం ప్రారంభవ ఎవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉ ండి లైవ్ ద్వారా టీవీల్లో ఉగాది పంచాంగ శ్రవణాన్ని వీక్షించాలని కోరారు. భద్రాద్రిలో యథావిధిగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తామని, కేవలం ఆలయ ప్రాంగణంలో మాత్రమే శ్రీరామనవమి వేడుకలు జరుగుతాయన్నారు. బహిరంగ వేడుకలు నిర్వహించొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తామని చెప్పారు. ఈసారి కల్యాణ ఆహ్వాన పత్రికలు కూడా ముద్రించలేదన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా భక్తులు పరిస్థితిని అర్థం చేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి డోర్ డెలీవరి ద్వారా శ్రీసీతారాముల స్వామివారి తలంబ్రాలు పంపిస్తామని చెప్పారు. మరోవైపు కరోనా వ్యాప్తి నివారణకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సుదర్శన, మృత్యుంజయ హోమాలను నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, అదనపు కమిషనర్ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఖాళీ

నిర్మానుష్యంగా మారిన విమానాశ్రయం

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా ఎఫెక్ట్ నేపథ్యంలో ప్రయాణికులెవరూ రాకపోవడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మానుషంగా మారిపోయింది. దాదాపు ఉ దయం నుంచే అంతర్జాతీయ విమానాలను అధికారులు రద్దు చేశారు. అధికారికంగా 22వ తేదీ నుంచి అంతర్జాతీయ విమానాలను రద్దు చేశారు. కాగా.. కరోనా వైరస్ విజృంభించడంతో ఈ ఉదయం రావల్సిన అంతర్జాతీయ విమానాలను రద్దు చేశారు. దీంతో ఎయిర్ పోర్టు పూర్తిగా నిర్మానుష్యంగా మారిపోయింది. కరోనా వైరస్‌పై విస్తృతంగా ప్రచారం చేస్తున్న వారిలో రాచకొండ పోలీసులు ముందు వరుసలో ఉన్నారు. సోషల్ మీడియాను వినియోగించుకుంటూ ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. కరోనా బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో... ఎప్పటికప్పుడు అలర్ట్ చేస్తున్నారు. సిగ్నల్ పడ్డప్పుడు ట్రాఫిక్ పోలీసులు రోడ్డుపై నిల్చుని ప్రయాణీకులకు చేతులు కడుక్కోవడం గురించి చెప్పడం అందరినీ ఆకట్టుకుంది. తాజాగా మరో వీడియోని ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. శానిటైజర్ లేకున్నా సబ్బుతో చేతులు కడుక్కోవచ్చని.. దాన్ని అందుబాటులో ఉ ంచుకోవాలన్న విషయాన్ని చెబుతూ వీడియో షేర్ చేశారు. కరోనా వైరస్‌ను సబ్బు ఎలా నిర్మూలిస్తుందో ఆ వీడియోలో తెలుసుకోవచ్చు. శానిటైజర్ లేకుంటే సబ్బు జేబులో పెట్టుకోండి. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇది అనివార్యం. ఇతరులు ముట్టుకొన్న ఏ వస్తువును తాకినా 20 సెకన్ల పాటు చేతులను వెనుక ముందు కడుక్క

ఇదీ సుదీర్ఘ నేపథ్యం!!

శస్త్ర విద్యలు అస్త్రప్రయోగాలు మన దేశంలో అనాదిగా పరిఢవిల్లడం చరిత్ర. ఈ చరిత్రకు విదేశీయులు మన దేశాన్ని దురాక్రమించిన సమయంలో గ్రహణం పట్టింది! క్రీస్తుశకం ప్రారంభం కావడానికి పూర్వం నాలుగైదు శతాబ్దులవరకు మన రక్షణ పాటవం ప్రపంచ ప్రసిద్ధం. సైనికులు సమరవీరులు మాత్రమేకాక శస్త్రాస్త్ర ప్రయోగాలు చేయగలగిన పౌరులు సైతం మన దేశపు సరిహద్దులను రక్షించడం సహస్రాబ్దుల చరిత్ర. బ్రిటన్ బీభత్స 'పాలన'కొనసాగిన సమయంలో 'హరవిలాస శారద'అన్న న్యాయ కోవిదుడు 'బాల్య వివాహాల నిషేధ శాసనానికి' రూపకల్పన చేశాడు అది 'శారద చట్టం' పేరుతో ప్రసిద్ధికెక్కింది. ఈ హరవిలాస శారద గొప్ప జాతీయ చరిత్రకారుడు. 'హిందూ సుపీరియారిటీ'– హైందవ ఔన్నత్యం– అన్న పేరుతో ఆయన వ్రాసిన చరిత్ర గ్రంథంలో ప్రాచీన భారతంలో పరిఢవిల్లిన ఆయుధ విద్య గురించి అనేక వివరాలున్నాయి. ఈ గ్రంథం ఇప్పటికి నూట పదహైదు సంవత్సరాల క్రితం 1905లో మొదటిసారి ముద్రితమైంది. "క్రీస్తునకు పూర్వం నాలుగవ శతాబ్దిలోను అంతకు పూర్వం కూడ మన దేశంలోకి చొరబడడానికి యత్నించిన గ్రీసు దేశపు బీభత్సకారులు 'తక్షశిల మహావిద్యాలయం' జోలికి మాత్రం వెళ్లలేదు.

నేటినిజం
ఆదివారం 22-3-2020

దాదాపు పదివేల మంది విద్యార్థులకు, వెయ్యిమంది ఆచార్యులకు నిలయమైన ఈ మహా విద్యాలయంలోకి గ్రీసు దేశపు హంతకుల కంటె పూర్వం 'మిశ్రీ'– నేటి ఈజిప్ట్– ప్రాంతంనుంచి వెడలిన బీభత్సకారులు చొరబడ్డారు..." అన్నది ఈ గ్రంథం లోని మాట! "అంతవరకు ప్రశాంతంగా ఉన్న ఆశ్రమంలో మా ప్రవేశాన్ని విద్యార్థులు కాని ఉపాధ్యాయులు కాని పట్టించుకోలేదు! కానీ మేము విధ్వంసకాండను మొదలుపెట్టిన వెంటనే మాపై అగ్నివర్షం కురిసింది, పిడుగులు పడినాయి, మాడి మసైపోయిన సైనికులు కాక మిగిలిన వారం పారిపచ్చేశాము"అని మిశ్రీ దేశీయులు తమ బీభత్సయాత్ర భంగమైన తీరు గురించి, భారతీయులు భంగపరచిన తీరు గురించి వ్రాసుకున్నారని 'హర విలాస శారద' వివరించి ఉన్నాడు. ఈ వ్రాతలు చదివినందువల్లనే తాము 'తక్షశిల' జోలికిపోలేదని గ్రీసు బీభత్సకారులు కూడ వ్రాసుకున్నారు. 'అలెగ్జాండర్ గ్రేటు'అనే గ్రీసు బీభత్సకారుడు మన దేశపు శివారులనుంచి వెనుదిరిగి పోవడానికి ఒక ప్రధాన కారణం కూడ ఈ మన అస్త్రశస్త్ర పాటవం... ఆయుధ విద్య! ఈ విద్యలు కాలక్రమంలో నశించడంవల్లనే దాదాపు పన్నెండు ఏళ్ల తరువాత 'జిహాదీలు' తక్షశిల మహావిద్యాలయాన్ని ధ్వంసం చేశారు!! ఇలా ఒకప్పటి మన సమర పాటవం బ్రిటన్ ముష్కరుల బీభత్స'పాలన' కాలంలో మరింత నశించింది!! డెబ్బయి ఏళ్లుగా విదేశాలపై ఆయుధాలకోసం మనం ఆధారపడి ఉండడానికి ఇదీ సుదీర్ఘ నేపథ్యం!! 'తేజస్' యుద్ధవిమానాలను స్వదేశీయ పరిజ్ఞానంతో నిర్మించుకోవాలన్న పథకానికి 1983లో రూపకల్పన జరిగింది. ఈ విమానాలు తయారుకావడానికి ముప్పయి రెండేళ్లు పట్టడం కూడ చరిత్ర! 2015లో ఈ విమానాలు రూపొందాయి! "యోజనాం సహస్రేషు శనైః గచ్ఛేత్, పపీలికా..."– వేలకొలదీ మైళ్ల దూరాన్ని 'చీమ'మెల్లమెల్లగా నడిచి గమ్యం చేరినట్టు– 'తేజస్' విమానాలు కూడ ఇన్నాళ్లకు గగన సమర ప్రాంగణ ప్రవేశం చేయనున్నాయి. ఇదివరకే రక్షణ దళాలవారు నలబయి 'తేజస్'లను కొనాలని నిర్ణయించారట... ఇప్పుడు మరో ఎనబయి మూడు!

తెలంగాణలో 18కు చేరిన కరోనా కేసులు

కమాండ్ కంట్రోల్ నుంచి సమీక్షిస్తున్న మంత్రి ఈటెల

తెలంగాణలో మరో 6 కరోనా ల్యాబ్‌లు ఏర్పాటు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా కల్లోలానికి ప్రపంచదేశాలు చిగురుటాకులా వణికిపోతున్నాయి. అన్ని దేశాలు ఈ మహమ్మారి వ్యాప్తి నివారణకు ఎన్ని జాగ్రత్త చర్యలు చేపట్టినా కరోనా వైరస్ బారిన పడిన వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ఇప్పటివరకు భారత్‌లో 209 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా.. ఇందులో ఇతర దేశాల నుంచి వచ్చిన వారే అధికంగా ఉండటం గమనార్హం. తెలంగాణలో కరోనా పాజిటివ్‌ల సంఖ్య 18కు చేరుకుంది. శుక్రవారం మరో రెండు కేసులు నమోదయ్యాయని తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ వెల్లడించారు. ఇవాళ మరో రెండు కేసులు నమోదయ్యాయి. అయితే ఈ పదెనిమిది మందిలో ఎవరికి ప్రాణాపాయం లేదు. విదేశాల నుంచి వచ్చిన వారికే కరోనా సోకింది. తెలంగాణలో మరో 6 కరోనా ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నాం. వేల మందికి క్వారంటైన్ చేయగలిగేలా సన్నద్ధం అయ్యామని మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం సీఎం కేసీఆర్ కరీంనగర్‌లో పర్యటించనున్నారు. కరోనా నివరాణ చర్యలపై అక్కడి అధికారులుతో కేసీఆర్ సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు కరోనా నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరింత అలర్ట్ అయ్యింది. ఇప్పటికే ముందు జాగ్రత్త చర్యలను చేపట్టిన సర్కార్.. కరోనా పాజిటివ్ కేసులు 18కి పెరగడంతో నివారణ చర్యలను ముమ్మరం చేసింది. ఇప్పటికే 16 కేసులు నమోదు కాగా.. తాజాగా మరో ఇద్దరికి కరోనా పాజిటివ్ అని తేలింది. ఈ నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఈటెల రాజేందర్ కమాండ్ కంట్రోల్ రూం నుంచి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.ఇప్పటికీ తెలంగాణలోఉన్న వాళ్లకు ఎవరికీ కరోనా రాలేదు. విదేశాల నుంచి వచ్చిన వాళ్లకే కరోనా వచ్చింది. ఈ నేపథ్యంలోకరోనాను ఎదుర్కునేందుకు అన్నిరకాల ప్రణాళికలకు ప్రభుత్వం సిద్ధంచేసింది. తెలంగాణలో ఆరు కరోనా ల్యాబ్ లు ఏర్పాటయ్యాయి. విదేశాల నుంచి వచ్చేవారితోనే కరోనా వైరస్ వ్యాపిస్తుండటంతో కట్టడి కోసం ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుంటోంది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో కరోనా లక్షణాలు ఉన్న ప్రయాణికులను గుర్తించిన వెంటనే వారిని వైద్యశాలలకు తరలించేందుకు 20 అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. దీంతోపాటుగా రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలోనూ కరోనా అనుమానితులను తరలించేందుకు ఒకటి చొప్పున అంబులెన్స్ లను అందుబాటులో ఉంచారు. కరోనా అనుమానితుల సమాచారం అందిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకుని దవాఖానలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకు తెలంగాణలో పాజిటివ్ గా తేలిన వారందరూ బాగానే ఉన్నారు. వాళ్లకెవరికీ ప్రాణాపాయం లేదు. వాళ్లందరికీ సర్కార్ క్వారంటైన్ లోఉంచి మెరుగైన చికిత్సను అందిస్తోంది. అటు.. సీఎం కేసీఆర్ పిలుపుమేరకు తెలంగాణ ప్రజలు కూడా అప్రమత్తమయ్యారు. ఎవరికి వారు స్వీయ రక్షణచర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే చాలామంది జనం ఇంటికే పరిమితమయ్యారు. అత్యవరసమైతే తప్ప బయటకు రావడంలేదు. దీంతో.. రోడ్లన్నీ దాదాపు ఖాళీగానే కనిపిస్తున్నాయి. కరోనా నేపథ్యంలో డాక్టర్ల పాత్ర కీలకంగా మారిందన్నారు ఆరోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్. కరోనా అనుమానితులకు మన వైద్యులు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. అటు.. మంత్రి ఈటెల విరామం లేకుండా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. స్క్రీనింగ్, క్వారెంటైన్ విభాగాలను స్వయంగా పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఈటల రాజేందర్‌ను మెడికల్ జేఏసీ కలిసింది. కరోనా ట్రీట్మెంట్ ఇస్తున్న ఆస్పత్రుల్లో వైద్య సిబ్బందికి పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్ ఇవ్వాలని కోరింది. ఐసోలేషన్ ప్రాంతాల్లో పనిచేస్తున్న వాళ్లకు ట్రాన్స్పోర్ట్ ఫెసిలిటీ కల్పించాలని విజ్ఞప్తి చేసింది. వారి సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య సిబ్బందికి ఔ–95 మాస్కులను అందజేసింది.

కరోనా నియంత్రణకు కదిలిన జీహెచ్ఎంసీ

కరోనా నియంత్రణకు జీహెచ్ఎంసీ అన్ని చర్యలు చేపడుతున్నది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా హైదరాబాద్ పలుచోట్ల స్ప్రేయింగ్ చేస్తున్నారు. జీహెచ్ఎంసీ 30 సర్కిళ్లలో ఎంటమాలజి విభాగానికి 125 స్ప్రేయింగ్ యూనిట్స్ వున్నాయి. 150 వార్డులలో అవసరమైన చోట స్పెషల్ శానిటేషన్ స్ప్రేయింగ్ లో పాల్గొనేందుకు ఈ యూనిట్స్ సిద్ధంగా వున్నాయి. ప్రతి యూనిట్ లో 18 మంది సిబ్బంది వున్నారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి, ఇవిడిఎం విభాగం నుంచి శిక్షణ పొందిన 300 మంది సిబ్బంది పలుచోట్ల సోడియం హైపో క్లోరైడ్ స్ప్రేయింగ్ చేపట్టారు. విదేశాలనుండి వచ్చిన భారతీయులు, విదేశీయుల వివరాలు సేకరిస్తున్న సిబ్బంది.. మొత్తం సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. వారు సెల్ఫ్ క్వారెంటైన్ అయ్యారా, లేదా, ఆరోగ్యస్థితి, కుటుంబ సభ్యుల ఆరోగ్యం గురించి వాకబు చేస్తున్నారు. సెల్ఫ్ క్వారెంటైన్ జరిగిన ఇండ్లు, చుట్టుపక్కల ప్రాంతాలు, కరోనా పాజిటివ్ కేసులు గుర్తించిన ప్రాంతాలు, ప్రభుత్వం క్వారెంటైన్ చేసిన ప్రాంతం, దాని పరిసరాలలో జీహెచ్ఎంసీ సిబ్బంది క్రిమి సంహారకాలను స్ప్రే చేస్తున్నారు.

కరోనా ఎఫెక్ట్‌తో థర్మల్ స్క్రీనింగ్

–బాసరలో నిలిచిపోయిన దర్శనాలు

ఆదిలాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని సిర్పూర్ పేపర్ మిల్లు నిర్వాహకులు శానిటేషన్ చర్యలు చేపట్టారు. కార్మికులకు థర్మల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడంతో పాటు మిల్లు పరిసరాలను రసాయనాలతో శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు జేకే మిల్లు యాజమాన్యం తెలిపింది. కరోనా వైరస్ ఎఫెక్ట్ దేవాలయాలపై పడింది. కరోనా నేపథ్యంలో నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రాన్ని ఆలయ అధికారుల మూసేశారు. వేల సంఖ్యలో భక్తులు ఒకదగ్గర చేరితే వైరస్ వ్యాప్తి చేందే అవకాశం ఉంటుందని ఆలయ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా ఆలయంలో ప్రవేశాన్ని నిలిపేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు మాస్కులు ధరించాలని అధికారులు సూచించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దుల్లో ఎక్కడికక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి కాకుండా విదేశాల నుంచి ఎవరైనా వస్తున్నారా అని ఆరా తీస్తున్నారు. బస్సుల్లోనూ తనిఖీలు జరుగుతున్నాయి. అలాగే ఇప్పటికే ముహూర్తాలు నిర్ణయించుకున్న వారు? కుటుంబసభ్యుల మధ్య మాత్రమే పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. వధూవరులు మాస్కులు పెట్టుకొని మరీ.. కరోనాను ఎదుర్కోవడానికి అందరూ అప్రమత్తంగా ఉండాలని చాటిచెబుతున్నారు.

జనతా కర్ఫ్యూ.. మెట్రో సేవలు బంద్

న్యూఢిల్లీ,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం జనతా కర్ఫ్యూనకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. జనతా కర్ఫ్యూలో భాగంగా ప్రజలంతా ఆరోజు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని కోరారు. ఈ నేపథ్యంలో ఆదివారం మెట్రో సేవలను నిలిపివేస్తున్నట్టు ఢిల్లీ మెట్రో రైలు కార్పొరేషన్ ప్రకటించింది. ప్రజలు ఇళ్లలో ఉండి జనతా కర్ఫ్యూను విజయవంతం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. కరోనాపై పోరాటం చేయడం చాలా ముఖ్యమైనదని పేర్కొంది. కాగా, కేంద్ర ఆరోగ్యశాఖ శుక్రవారం ఉదయం వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో 195 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి.రోనా వైరస్ నియంత్రణ కోసం కేంద్రం పలు కఠిన నిర్ణయాలను తీసుకుంది. మార్చి 22 నుంచి వారం రోజులపాటు అంతర్జాతీయ విమానసర్వీసులను రద్దుచేస్తున్నట్టు ప్రకటించింది. రైళ్లలో జనసమ్మర్దాన్ని నివారించే ఉద్దేశంతో తాము ఇస్తున్న పలు రాయితీలను నిలిపివేస్తూ కేంద్ర రెల్వే శాఖ ఆదేశాలు జారీచేసింది. అలాగే పలు రాష్ట్రాలు కూడా కరోనా నియంత్రణలో భాగంగా మార్చి 31వరకు షాపింగ్ మాల్స్, విద్యాసంస్థలు, సినిమా హాళ్లు మూసివేయాలని ఆదేశాలు జారీచేశాయి.

ప్రకృతి ప్రకోపాలకు పాపం మనదే

హైదరాబాద్, మార్చి 21:భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు పరిశుభ్రత,స్వచ్ఛత ఆధారంగా ఉంటాయి. పండగలు, పబ్బాలు, ఆచారాలు అన్నీ కూడా ఆరోగ్య సూత్రాలతో ఇమిడి ఉన్నాయి. ఇవన్నీ మరచి ఇప్పుడు మనం కరోనా రావడంతో మళ్లీ పాత ఆచారాల వైపు చూస్తున్నాం. సోషల్ మీడియాలో ఇప్పుడు వీటి గురించి గొప్పగా ప్రచారం చేస్తున్నాం. నిజానికి ఇవి నిత్యం ఆచరించదగ్గ అలవాట్లు. వీటిని చులకన చేసి ఇష్టం వచ్చినట్లుగా. విచ్చలవిడిగా వ్యవహరించడం వల్లనే అదుపు చేయలేని అంటురోగాలు పుట్టుకు వస్తున్నాయి. కరోనా నేపథ్యంలో కొన్ని మౌళిక ప్రశ్నలు లేవనెత్తుతున్న తీరు ఆలోచించేవిగా, చర్చనీయాంశంగా ఉన్నాయి. ప్రజలను పారిశుద్యం వైపసు మళ్లించడంలో,ప్రధానంగా వనరుల వినయోగంలో పాలకులు ఎలా విఫలమయ్యారో గమనించాలి. నిజంగానే వీటిపై దేశవ్యాప్తంగా చర్చ సాగాలి. ప్రధానంగా నేటికీ వేలాది గ్రామాలకు కరెంట్ రోడ్డు సౌకర్యాలు లేవు. స్కూళ్లు, విద్యాసౌకర్యాలు లేవు. ఇన్నేళ్లయినా ఎందుకు వీటిపై దృష్టి పెట్టలేదన్న విషయాన్ని ప్రశ్నించుకోవాలి. చదవుతోపాటు సంస్కారం నేర్పే బాధ్యతను విద్యారంగం విస్మరిస్తోంది. ప్రకృతిని విధ్వంసం చేసే చర్యల కారణంగానే అనేక ఉత్పాతాలను ఎదుర్కొంటున్నారు. రకరకాల వ్యాధులను కొనితెచ్చుకుంటున్నాం. ఉప్పెనలు, భూకంపాలు, కార్చిచ్చులు, ఇవన్ని ఉపద్రవాలే. మనిషి చేస్తే తప్పులకు ప్రకృతి తనకు తాను మార్చుకునే క్రమంలో ఇలాంటి భయంకర వ్యాధులను ఉద్భవించడం చూస్తున్నాం. ఎయిడ్స్ వ్యాధి రాకపోయి ఉంటే ఒక్కడు కూడా ఏక పత్నివ్రతుడిగా బ్రతికేవాడు కాదు.కరోనా రాకపోయుంటే సిస్టమ్ ఇంతగా కంట్రోల్ అయేదికాదు..! ఇపుడు ఆకాశం నిర్మలంగా ఉంది. కాలుష్యం లేని గాలి ప్రపంచమంతా వీస్తుంది.మనిషిని మనిషి తాకకుండా గౌరవించు కుంటున్నారు.కుటుంబాలు ఒకే చోట ఉండి ప్రేమలు పంచుకుంటున్నారు. చచ్చినోళ్ళు చావగా, బతికున్న వారు మన ఆచార వ్యవహారాలకు అలవాటు పడుతున్నారు..కొన్ని వేల మూగజీవాలు ప్రాణాలతో బతికిపోయాయి. ఏ విపత్తు ఊరికేరాదు.. అది మనిషి మేధస్సుకి అందలేదంటే, కచ్చితంగా అది మనిషి మంచికోసం జరగడానికని అర్థం చేసుకోవాలి. తినడానికైనా.. దేనికైనా ఓ పద్ధతిఉంటుంది. ఏదిపడితే అది తింటే ఏం జరుగుతుందో కరోనా నిరూపించింది. గబ్జ్ఇలాలను కూడా వదలకుండా తినడం ఎంతవరుకు సబబో ఆలోచించాలి. మనం ఏం తినాలో ఏం తినకూడదదో అన్నదానికి లెక్కలు ఉన్నాయి. ఎక్కడ ఏది బ్యాలన్స్ తప్పినా... మనిషి మారకపోతే ప్రకృతి ప్రకోపిస్తుంది. ఈ చర్యను సైన్స్ వైరస్ అంది. భారతీయ సమజాం ప్రకృతి ధర్మం అంటుంది. ఇంకా కొందరు దేవుడు అనొచ్చు..ఎవరి ఆలోచన వారిది... ఏదిఏమైనా ప్రకృతికి విరుద్ధంగా నడుచుకుంటే ఉపద్రవం తప్పదన్న హెచ్చరికలు అప్పుడప్పుడూ ఇలా వస్తుంటాయి. ఒక సూక్ష్మ జీవి, కంటికి కనపడదు. దాన్ని చూసిన వాల్ళెవరూ లేరు. అయినా న్యూయార్క్‌లోని ఒక వెయిటర్, బెంగళూరులోని కూలి, తెలంగాణలోని మొక్కజొన్న రైతు, కువైట్‌లోని సెలూన్ వర్కర్..ఇలా ప్రతి ఒక్కరూ దాంతో యుద్ధం చేస్తున్నారు. బతుకుని కోల్పోతున్నారు. నిశ్శబ్దంగా అన్నీ కుప్పకూలి పోతున్నాయి. దేశాలకి దేశాలే ఐసోలేషన్‌లో వెళ్లిపోవడం ఎప్పుడూ జరగలేదు.పార్కుల్లో మనుషులు లేరు, ఆలయాలు ఖాళీ, థియేటర్లు లేవు. మనుషులందరినీ కలిపే సంబరాలు, ఉత్సవాలు లేనేలేవు. తిరుమలలో క్యూలైన్లు లేవు. వెళితే దర్శనం అయిపోతుంది. వెళ్లాలంటేనే భయం.ఎక్కడో ఉండనకుంటే , మన ఊరికి కూడా వచ్చేసింది. ఎక్కడో చైనాలో వచ్చింది. మనకేం కాదులే అనుకున్నాం. చైనా వాళ్లు ఏం చేసినా ఓవర్ అనుకున్నాం. తమ దేశానికే గోడ కట్టుకున్న మొండివాళ్లు, వైరస్‌ని కూడా అంతే మొండిగా తరిమేశారు. అది ప్రపంచం మీదికి వచ్చి పడింది. ఇదేదో చిన్న విషయం అనుకున్నా ఇటలీ ఒక పెద్ద యుద్ధమే చేస్తోంది.

ఎంత పెద్ద యుద్ధమంటే 80 ఏళ్లు పైబడిన వాళ్లు చచ్చినా ఫర్వాలేదనుకునే యుద్ధం. ప్రపంచంలోనే అన్ని రాజకీయాలు పక్కకెళ్లిపోయాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల గురించి ఎవరికీ ఆలోచన లేదు. సిరియా సంక్షోభంపైన వార్తలు లేవు. ఇరాన్ రాజకీయాలు మానేసి ప్రజల్ని ఎలా కాపాడుకోవాలా అని ఆలోచిస్తూ ఉంది. జిహాద్ అని అరిచేవాళ్లు కూడా ఈ కొత్త శత్రువుకి భయపడుతున్నారు. పాకిస్తాన్‌కి ఇపుడిపుడే అర్థమవుతూ ఉంది. తాలిబన్లు కూడా చర్చలు గురించి మాట్లాడడం లేదు. ప్రపంచ యుద్ధాల్లో కూడా ఇంత సంక్షోభం లేదు. అమెరికాలోని జాక్సన్‌విల్లీలో 20 కేసులు నమోదయ్యాయి. ఆ ఊరికి నాకూ ఏ సంబంధం లేదు ఒకప్పుడు.కానీ ఇప్పుడు మా అబ్బాయి ఉన్నాడు. విన్నప్పటి నుంచి టెన్షన్. ఇది నా ఒక్కడి బాధ కాదు, ప్రపంచమంతటి బాధ. న్యూయార్క్‌లో ఆంక్షలు పెడితే నూజివీడులోని వందలాది మంది తల్లిదండ్రులు నిద్రపోరు. కాలిఫోర్నియాలో కరోనా వస్తే కరీంనగర్‌లోని ఒక తల్లి దుఃఖిస్తుంది. ప్రపంచం చిన్నదై పోయిందని సంతోష పడ్డాం, ప్రపంచంలో ఎక్కడేం జరిగినా దుఃఖించాల్సిందే. ఈ విషవు గాలి మనుషుల్ని ఆర్థికంగా నరికేయడం ప్రారంభించింది. ఇలా ఎంతకాలం అన్నదానికి ఇప్పుడే సమాధానం లేదు. అయితే మనం పాటించే ఆచారవ్యవహారాలకు అనుగుణంగా, మనం తసీఉకునే జాగ్రత్తలను బట్టి ఇది ఆధారపడి ఉంటుంది. ప్రజల నుంచి ప్రజలకు వేగంగా విస్తరించకుండా కట్టడి చేసుకోగలిగితే మంచిది. ఆరోగ్య సూత్రాలను పాటించి వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడమే తక్షణ మందు.

కరోనా వస్తే అంతే సంగతులా?

ఆర్థికంగా నిలదొక్కుకునే మార్గాలేవీ

మరింతగా దిగజారనున్న ప్రజల స్థితిగతులు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ ఒకరి నుంచి ఇంకొకరికి అంటుకున్నట్టు, ఆర్థిక మాంద్యం కూడా అంటువ్యాధిలా ఇప్పుడు అందరినీ రోడ్డున పడేస్తోంది.కోళ్ల రైతు దివాళా దశలో ఉన్నాడు. స్కిన్‌లెస్ చికెన్ కిలో 60 రూపాయలకే హైదరాబాద్‌లో అమ్ముతున్నారు. అయినా కొనే వాళ్లు లేరు. ఊళ్లలో ఊరికే ఇచ్చినా తీసుకునే వాళ్లు లేరు. దీని మీద ఆధారపడిన లక్షలాది మంది బతుకులు ధ్వంసమై పోతున్నాయి. రోడ్డు మీద చికెన్ పకోడీ అమ్మేవాడి దగ్గరి నుంచి రెస్టారెంట్లో చికెన్ బిర్యానీ అమ్మేవాడి వరకు బాధితులే. కోళ్లదాణాకి డిమాండ్ లేకపోవడంతో మొక్కజొన్న రైతు కష్టాల్లో ఉన్నాడు. షూటింగ్‌లు ఆగిపోయే సరికి దేశ వ్యాప్తంగా లక్షలాది మంది సినీ కార్మికులు రోడ్డునపడ్డారు. రోడ్డు మీద మనుషులు లేకపోయే సరికి ఆటో డ్రైవర్ పెళ్లాం పిల్లలు పస్తులుంటున్నారు. కిరాయి కట్టకపోతే ఇల్లు ఖాళీ చేయిస్తారు. కిస్తు కట్టకపోతే ఆటో లాక్కుంటారు. ఆకలి ఆత్మహత్యల్ని పెంచుతుంది. వ్యాపారాలు లేకపోతే జీఎస్టీ ఆదాయం రాదు. డబ్బులు లేకపోతే ప్రభుత్వాలు సరిగ్గా నడవవు. ఆ భారం ఉద్యోగులు మోయాలి. కరోనా దెబ్బతినే ప్రధాన రంగం మీడియా. అసలే అంతంత మాత్రంగానే ఉన్న మీడియాకి యాడ్ రెవెన్యూ తగ్గిపోతుంది. అరకొర జీతాలకి బదులు పూర్తిగా ఇవ్వడం మానేస్తారు. బెంగళూరులో పనులు దొరక్క కొన్ని వేల మంది రాయలసీమ వలస కూలీలు తిరిగి ప్లలెలు చేరుకుంటున్నారు. కరోనా ప్రభావం ఇంకొద్ది రోజులు కొనసాగినా హైదరాబాద్‌లో ఉన్న వేలాది మంది ఒరిస్సా , యూపీ కార్మికులు ఇళ్లకు వెళ్లిపోతారు. ఈ విధ్వంసం సూక్ష్మంగా జరిగిపోతూ ఉంది.ఆయుధాలతో అందరినీ వణికించే అమెరికా కూడా కరోనాకి వణికిపోతూ ఉంది. ఎందుకంటే అది సూక్ష్మజీవి. ఎంత పెద్దవా÷–లజైనా దానికి లెక్కలేదు. ట్రంప్ కూడా రోజుకి పదిసార్లు చేతులు కడుక్కుని ముఖం దగ్గరికి చేతులు రాకుండా చూసుకుంటూ ఉన్నాడు.తనంతట వాడు లేదు అనుకున్నప్పుడు, మనిషికి తానేంటో ప్రకృతి చూపిస్తూ ఉంటుంది. మనం బాగుండాలి, కానీ మనం మాత్రమే బాగుండాలి అంటే ప్రకృతి ఒప్పుకోదు. ఈ భూమి అందరిదీ. మనిషి రాతకోతలు నేర్చుకుని తనది అని రిజిస్టర్ చేయించుకుంటున్నాడు.గూడు ఎక్కడ కట్టుకోవాలో తెలియక, పిచ్చిదానిలా తిరిగే ఒక పిచ్చుకకి కూడా ఈ భూమ్మీద హక్కుంది. దానికి రియల్ ఎస్టేట్ తెలియకపోవచ్చు. మనం రోడ్ల కోసం చెట్లు నరుకుతున్నప్పుడు వేలాది పక్షి పిల్లలు గొంతు ఎండేలా ఏడ్చి చచ్చిపోయి ఉంటాయి. ఈ మౌళిక ప్రశ్నల ఆధారంగా మన జీవనం సాగాలి. మనదేశంలో చాలా వనరులు ఉన్నా ఇతంరవకు వాటిని సక్రమంగా వాడుకోలేదు. దేశంలో కరంట్ 3.44 లక్షల మెగావాట్లు ఉన్నది. అయినా సగం రాష్ట్రాల్లో ఇంకా చీకటి తాండవిస్తోంది. తెలంగాణలో తప్ప 16 రాష్ట్రాల్లో వ్యవసాయానికి 4, 5 గంటల కరంట్ మాత్రమే ఇస్తున్నారు. సరిపోయేంత ఉత్పత్తి ఉన్నా, కరంట్ వాడుకునే తెలివిని ప్రదర్శించడం లేదు. ఏ దేశానికి లేని వరం మనకు ప్రకృతి ఇచ్చింది. 70వేల టీఎంసీల నీళ్లు ఉన్నవి. వ్యవసాయానికి అనుకూలమైన భూమి 40 కోట్ల ఎకరాలు మాత్రమే. ఎందుకు సాగు నీరు అందడం లేదు. కేవలం 5కోట్ల ఎకరాలకే కాల్వల ద్వారా నీళ్లు అందుతున్న తీరు మన ఖర్మ కాకాపోతే ఏమిటన్న ప్రశ్న వేసుకోవాలి. నిజానికి మన దేశానికి జలవిధానం కూడా లేదు. ఏటా దేశంలో చాలాచోట్ల కరువు ఉంటుంది కానీ నీళ్లు ఇవ్వరు. ప్రాజెక్టులు కట్టరు. ఇవన్నీ కూడా పాలకుల నిర్లక్ష్యంగా చూడాలి. దేశం స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకోక పోవడం వల్ల కరోనా లాంటి సమస్యలు రాగానే అతలాకుతలం అవుతున్నాం. తట్టుకుని నిలబడగలిగే ఆర్థిక స్థోమత లేకుండా పోతోంది. ఎందుకిలా అన్నది ఆలోచన చేయాలి.

బ్యాంకింగ్ రంగంలో సాధ్యం కాని వర్క్ ఫ్రమ్ హోమ్

బ్యాంకులు తెరిస్తేనే కార్యకలాపాలు సాధ్యం

న్యూఢిల్లీ,మార్చి21(ఆర్ఎన్ఎ): బ్యాంకింగ్ రంగంలో వర్క్ ఫ్రం హోం సాధ్యం కాదని వివిధ బ్యాంకుల అధిపతులు ఇప్పటికే స్పష్టం చేశారు. బ్యాంకులను మూసివస్తే ఆర్థికరంగం మరింత అతలాకుతలం కాగలదు. మనదేశంలోని పది బ్యాంకులను కలిపి నాలుగు పెద్ద బ్యాంకులుగా మారుస్తున్న సంగతి తెలిసిందే. ఈ పనులు ఈ నెల 31లోపు పూర్తి కావాలి కాబట్టి వీటి ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోమ్' ఇవ్వడం సాధ్యం కాదని మేనేజర్లు చెబుతున్నారు. నాన్‌బ్యాంక్ లెండర్లు మాత్రం తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోం ఇస్తున్నాయి. అడ్వైజ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ రెండు వారాలపాటు ఇంటి నుంచే పని చేయాలని ఉద్యోగులను కోరింది. కస్టమర్లు బ్రాంచ్‌లకు రాకుండా మొబైల్ యాప్‌ను వాడుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. ఎంతటి ఇబ్బంది వచ్చినా సేవలను కొనసాగించడానికి బ్యాంకులు బిజినెస్ కంటిన్యుటీ ప్లాన్లను రెడీ చేసుకున్నాయి. ప్రధాన హబ్, డిజాస్టర్ రికవరీ సెంటర్‌లో పనిచేయడానికి ఐటీ సిబ్బందిని కేటాయించాయి. ట్రెజరీ, ఫారెక్స్ ట్రేడింగ్ సేవలు యథాతథంగా కొనసాగించేందుకు ప్రత్యేక డివిజన్లను ఏర్పాటు చేశాయి. తమ ఉద్యోగులు ఫేస్‌మాస్కులు, శానిటైజర్లు కొనుక్కోవడానికి ప్రత్యేక అలవెన్సు ఇస్తామని ఎస్‌బీఐ తెలిపింది. అయితే కరోనా కేసులు పెరుగుతున్నా ఫైనాన్షియల్ ఇయర్ టార్గెట్లను పూర్తి చేయాలని కొందరు బ్యాంకు మేనేజర్లు ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు ఎక్కువవుతున్నాయి. బీమా పాలసీలటా÷–గ్గ÷ట్లను చేరుకోవాలంటూ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సిబ్బందిపై ఒత్తిడి తేవడంపై యూనియన్లు అభ్యంతరం తెలిపాయి. కరోనా వైరస్ కేసులు మరింత పెరిగి బ్యాంకులను మూసివేసే పరిస్థితి వచ్

జనతా కర్ఫ్యూలో పాల్గొందాం

హైదరాబాద్, మార్చి 21:ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆదివారం జనతా కర్ఫ్యూలో స్వచ్ఛందంగా పాల్గొందామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా చేపడుతున్న ఈ కర్ఫ్యూను ఎవరికి వారు విధిగా పాటిద్దామని సూచించారు. కార్యక్రమం విజయవంతానికి చేపట్టాల్సిన ఏర్పాట్లు, కార్యాచరణపై కలెక్టర్లు, పోలీసు, వైద్యారోగ్యశాఖ తదితర ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌ను ఆదేశించారు.

అంతకుముందు కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం సాయంత్రం ప్రధాని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కరోనా వైరస్ కట్టడికి రాష్ట్రంలో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని.. ఈ మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టేందుకు కేంద్రానికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారు.

సమిష్టిగా కట్టడిచేసేందుకు సిద్ధం వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు హైదరాబాద్‌లోని 'సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయోలజీ' (సీసీఎంబీ)ని ప్రయోగశాలగా ఉపయోగించాలని ప్రధానికి సీఎం కేసీఆర్ సూచించారు. పెద్దసంఖ్యలో రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించేందుకు ఇక్కడ అవకాశాలు ఉన్నాయని వివరించారు. కేంద్రం ఆధ్వర్యంలోని సీసీఎంబీలో జీవసంబంధ పరిశోధనలు జరుగుతున్నాయని.. కరోనా వైరస్ నిర్ధారణకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. కరోనా వైరస్ వ్యాప్తిని కేంద్రంతో కలిసి సమిష్టిగా కట్టడిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కేంద్రం తీసుకోవాల్సిన నిర్దిష్టమైన చర్యలపై సీఎం కేసీఆర్ పలు సూచనలు చేశారు. దేశంలో అతిపెద్ద నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌కు విదేశాల నుంచి ప్రయాణికులు భారీసంఖ్యలో వస్తుంటారని.. క్షుణ్ణంగా పరీక్షించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. జనసమ్మర్దం అధికంగా ఉండే ఈ నగరాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, చర్యలు తీసుకోవాలని కోరారు. విదేశాలనుంచి వచ్చినవారి ద్వారానే వైరస్ ప్రబలుతున్నదని పేర్కొంటూ..అంతర్జాతీయ విమానాల రాకపోకలను కొన్నిరోజులపాటు పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. ప్రజలు రైళ్ల ద్వారా ప్రయాణాలు చేస్తుంటారని..అన్నిరైల్వేస్టేషన్ల వద్ద పరీక్షలు నిర్వహించాలని కోరారు. రైల్వేస్టేషన్లు, బోగీల్లో హైశానిటేషన్ నిర్వహించాలని కోరారు. తెలంగాణలో ప్రజలు గుమికూడకుండా అన్నిచర్యలు తీసుకున్నామని.. శ్రీరామనవమి, జగ్నేకీరాత్ తదితర పండుగల సందర్భంగా ఉత్సవాలు రద్దుచేసినట్టు సీఎం కేసీఆర్ వివరించారు.

వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు

లోపించిన సమగ్ర జలవిధానం
నదీజలాల విషయంలో జాతీయ విధానం అవసరం
కృష్ణా నీటి పంపకాల్లో సమన్యాయం జరగాలి

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. నీటిని ఒడిసి పట్టే విధానాలు వసి÷-మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగు నీటికి ఏటా కటకట తప్పడం లేదు. జాతీయ జలవిధానం రూపొందించి నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకునిరావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయరాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రాలకూ అన్యాయం జరిగింది. కర్ణాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడింది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడింది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడింది. ఈ రకమైన వివాదాల్ని మున్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థవంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడింది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయాన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రాలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.

ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే ప్రయత్నాలు

అభివృద్ధి మంత్రంగా పథకాలకు నేడు పట్టం
కులవృత్తులకు ప్రాధాన్యంతో ఆర్థిక ఊతం

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): విమర్శలను పక్కన పెడితే ఇరు తెలుగు రాష్ట్రాల్లో అది కూడా విభజన తరవాత పోటీతత్వం పెరిగింది. అభివృద్ధితో ముందుకు సాగాలన్న తపన పెరిగింది. మనిషి బతకడానికి పట్టెడన్నం పెట్టడమే కాదు, మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారా ర్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెలగారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ గమనించడం ఆర్థిక ప్రగతికి దోహదపడిందనే చెప్పాలి.పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం పట్టిపోయింది. ప్రాజెక్టులు, మేఘమథనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకు తిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్‌లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. కానీ ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో వాస్తవాలకు దగ్గరగా లెక్కలు వేశారు. మనగురించి బడ్జెట్‌లో చర్చించారన్న భరోసా ఆయా వర్గాలకు కలిగింది. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. కోట్లాది శ్రమజీవులు స్వాభిమానంతో జీవించాలనే, సాధికారత సాధించాలనే తెలంగాణలో సిఎం కేసీఆర్ ఆకాంక్షను బడ్జెట్ ప్రతిబింబిస్తున్నది. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి ఇంతటి బృహత్ ప్రయత్నం సాగడం స్వాగతించాలి. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు– ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నది.



భక్తులకు ప్రవేశం నిషేధించడంతో బోసిబోయిన తిరుమల ఘాట్ రోడ్లు, పరిసరాలు, పుష్కరిణి, అలిపిరి టోల్‌గేటు

జోరుగా కరోనా నిరోధక చర్యలు

మంత్రుల సమీక్షలతో కదిలిన యంత్రాంగం
అధికారుల పర్యవేక్షణలో పారిశుధ్యం

మహబూబ్‌నగర్,మార్చి 21(ఆర్ఎన్ఎ): పాలమూరు ఉమ్మడి జిల్లాలోని మునిసిపాలిటీల్లో కరోనా వైరస్ రాకుండా చేపట్టాల్సిన నిరోధక చర్యలు జోరుగా సాగుతున్నాయి. మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలు ఇప్పటికే సమీక్షలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చారు. అధికారులు కూడా కలెక్టరల్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగారు. ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఇంటింటికీ తిరిగి జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమం అన్ని చోట్లా నిర్వహిస్తున్నారు. కీలకమైన శానిటైజేషన్ అమలులో మాత్రం మునిసిపాలిటీలు వెనుకబడ్డాయి. రాష్ట్రంలోనే అతిపెద్ద మునిసిపాలిటీ అయిన మహబూబ్‌నగర్‌లో ఉన్నతాధికారుల హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రి, వన్ టౌన్ చౌరస్తా, మార్కెట్ ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేశారు. కానీ పారిశుధ్య కార్మికులకు మాస్క్‌లు పంపిణీ చేయలేదు. డ్రెయినేజీలు శుభ్రం చేసిన తర్వాత వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సి ఉండగా చల్లడం లేదు. హోటళ్లు, తోపుడు బండ్ల వద్ద పూర్తిస్థాయి శానిటైజేషన్ చర్యలు చేపట్టడం లేదు. పబ్లిక్ టాయిలెట్ల వద్ద ఎప్పట్లాగే వాటర్, డెట్టాల్ ఉంచుతున్నారు. జడ్చర్ల మునిసిపాలిటీలో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉన్నది. మున్సిపల్ సిబ్బందికి సైతం మాస్కులు ఇవ్వని పరిస్థితి ఏర్పడింది. స్వచ్ఛందంగా పౌరులే ఇక్కడ మున్సిపాలిటీలో చేతులు శుభ్రం చేసుకునేందుకు అవసరమైన శానిటైజేషన్ కిట్‌ని అందించడం గమనార్హం. భూత్పూర్ మునిసిపాలిటీలో మాత్రం సిబ్బందికి మాస్కులు అందించడంతో పాటు మురికి కాల్వలు శుభ్రంచేసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. ఇక్కడ పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో చౌరస్తాలో ఎక్కడికక్కడ బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారు. కర్ణాటకకు సరిహద్దుగా ఉండి, అక్కడి నుంచి నిత్యం రాకపోకలు, సంబంధాలు నడిపే నారాయణపేట, మక్తల్, కోస్గి మునిసిపాలిటీలలో వైర్‌సపై అప్రమత్తత కరువైంది. దుకాణాలు, తోపుడుబండ్ల వద్ద శానిటైజేషన్ చర్యలేవీ చేపట్టలేదు. మక్తల్, కోస్గి మున్సిపాల్టీల్లో సైతం ఇదే పరిస్థితి ఏర్పడింది. ఈ మూడు మునిసిపాలిటీలకు కర్ణాటక నుంచి నిత్యం రాకపోకలు సాగే విషయాన్ని కనీసం పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించడం గమనార్హం. వనపర్తి జిల్లాలోని వనపర్తి, ఆత్మకూరు, కొత్తకోట మునిసిపాలిటీల్లో కరోనా నిరోధక చర్యలు అమలవుతున్నాయి. ఇక్కడ పారిశుధ్య కార్మికులకు మాసులు ఇవ్వడంతో పాటు, డ్రెయినేజీలు శుభ్రంచేసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. పట్టణంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అక్కడక్కడా ప్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కరోనా వైరస్ నిరోధక చర్యలు చేపడుతున్నారు. హోర్డింగ్స్ ఏర్పాటు చేయలేదు. అయితే ప్లెక్సీలపై నిషేధం ఉన్నందున ఏర్పాటు చేయడంలేదని, కానీ ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ చెబుతున్నారు. ప్రధాన వీధులను మాత్రం అత్యంత శుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ సిబ్బంది, మిగతా వీధులను వదిలేశారు. మునిసిపాలిటీల్లో ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నారు.

ఢిల్లీ రెస్టారెంట్లపై ఆంక్షలు: కేజ్రీవాల్

న్యూఢిల్లీ,మార్చి20(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నేపథ్యంలో ఢిల్లీలో మార్చి 31వరకు రెస్టారెంట్లను మూసివేయాలని నిర్ణయించినట్లు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. సీఎం కేజ్రీవాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..రెస్టారెంట్లలో భోజనం చేయడంపై నిషేధం అమలులో ఉంటుంది. అయితే ఆహారం తీసుకెళ్లడం, ఫుడ్‌డెలివరీ కొనసాగుతుందని తెలిపారు. సభలు, సమావేశాలు, సదస్సులు, ఇతర సామాజికకార్యక్రమాల్లో 20 మంది లేదా ఆపైన ఒక్కచోట ఉండేందుకు అనుమతి లేదని సీఎం కేజ్రీవాల్ చెప్పారు. విదేశాల నుంచి ఇండియాకు వచ్చినవారికి హోం క్వారంటైన్ స్టాంప్ వేయడం ప్రారంభించాం. కొంతమంది నేరుగా సూచనలు, నిబంధనలు పాటించకుండా ఇంటికెళ్లిపోతున్నారు. హోం క్వారంటైన్ అవసరమైన వారు పాటించకపోతే వారిని బలవంతంగా అరెస్ట్ చేసి..కేసు నమోదు చేస్తామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ ఉంటుందన్నారు.

బైకుపై వచ్చి చైన్ స్నాచింగ్

వికారాబాద్,మార్చి20(ఆర్ఎన్ఎ): జిల్లాలోని తండూరు పట్టణంలో చైన్ స్నాచింగ్ జరిగింది. ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగుడు దుకాణంలో కూల్‌డ్రింక్ ఇవ్వమని అడిగి షాపు యజమానురాలి మెడలో గొలుసు లాక్కుని బైక్‌పై పరారయ్యాడు. ఆమె కేకలు విన్న స్థానికులు దుండగుడిని పట్టుకునే ప్రయత్నం చేశారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ పుటేజీల ఆధారంగా విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. కొత్తవారు, ఎవరైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

కామారెడ్డిలో కరోనా లక్షణాలతో జవాన్

కామారెడ్డి,మార్చి20(ఆర్ఎన్ఎ): జిల్లాలో ఆర్మీ జవాన్‌కు కరోనా లక్షణాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు గుర్తించారు. దీంతో వెంటనే ఆయన్ను పరీక్షల నిమిత్తం హైదరాబాద్ చెస్ట్ ఆస్పత్రికి తరలించారు. కాగా.. మూడు రోజుల క్రితం ఢిల్లీ నుంచి ఆర్మీ జవాన్ రైల్లో వచ్చినట్లు గుర్తించడం జరిగింది. ఆర్మీ జవాన్ వచ్చిన రైలులో 8 మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. జలుబు, దగ్గు, తలనొప్పితో ఆ జవాన్ జిల్లా ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం చెస్ట్ ఆస్పత్రి వైద్యులు ఆయనకు టెస్ట్‌లు చేస్తున్నట్లు తెలుస్తోంది. టెస్ట్‌ల అనంతరం ఐసోలేషన్ వార్డ్‌కు తరలించి వైద్యం అందిస్తారని సమాచారం.

కబడ్డీని ఒలంపిక్స్ స్థాయికి తీసుకెళతాం

–లోక్‌సభలో కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి20(ఆర్ఎన్ఎ): స్వదేశీ క్రీడ కబడ్డీని ఒలింపిక్స్‌కు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు కేంద్ర క్రీడలశాఖ మంత్రి కిరణ్‌రిజిజూ తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద మొత్తం 2,880 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. వీరిని జాతీయ, అంతర్జాతీయస్థాయి పోటీలకు తీర్చిదిద్దనున్నట్లు లోక్‌సభలో వెల్లడించారు. ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.. కబడ్డీ స్వదేశీ క్రీడన్నారు. ఒలింపిక్స్‌కు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఖేలో ఇండియా కింద ప్రతిభావంతులైన క్రీడాకారులను, ఉత్తమ టీంలను గుర్తించామని వీరందరికి ఆధునిక సౌకర్యాలతో శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

కరోనాపై రాష్ట్రాలకు ఆరోగ్య శాఖ హెచ్చరికలు

–ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు చేయాలని సూచన

న్యూఢిల్లీ,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా జాగ్రత్తలపై అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు కేంద్ర ఆరోగ్యశాఖ లేఖ రాసింది. ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగుల పనివేళలు రెగ్యులేట్ చేయాలని సూచించింది. కరోనాపై ప్రజల్ని చైతన్య పరిచేలా కార్యక్రమాలు చేపట్టాలని.. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొద్దని.. జనసమూహాలకు దూరంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. ప్రైవేట్ సంస్థలు వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని.. ఆదివారం ప్రజలంతా ఇంటి వద్దే కర్ఫ్యూలో పాల్గొనాలని తెలిపింది. కరోనాకు ఇంకా వ్యాక్సిన్ అందుబాటులోకి రాలేదని ఆరోగ్యశాఖ తెలియజేసింది. కరోనా వైరస్ తీవ్రత రోజురోజుకు పెరిగిపోతన్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాయి. కరోనా వైరస్‌కు సంబంధించి ప్రచారమయ్యే వదంతులను నమ్మొద్దని సూచిస్తున్నాయి. అంతేగాక ప్రజలను భయాందోళనలకు గురిచేసేలా ఎవరైనా

వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నాయి. అయినాసరే కొందరు ఆకతాయిలు తమ బుద్ధి మార్చుకోవడం లేదు. ఎప్పుడూ ఏదో ఒక తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియోలను ప్రచారం చేస్తూ జనాన్ని భయపెడుతున్నారు. తాజాగా ఇలాంటిదే ఒక ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నది. దేశంలో త్వరలోనే లాక్‌డౌన్ విధించబోతున్నారంటూ ఇద్దరు వ్యక్తులు ఫోన్లో మాట్లాడుకున్న సంభాషణ ఆ ఆడియో క్లిప్పింగుల్లో ఉన్నది. అయితే ఇది ఒట్టి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కొట్టిపారేసింది. జనం ఇలాంటి వదంతులు నమ్మవద్దని సూచించింది. దేశంలో ఇప్పటికప్పుడు లాక్‌డౌన్ విధించాల్సిన అవసరం ఏమీ లేదని, ఎవరో ఆకతాయిలు ఉద్దేశపూర్వకంగా ఈ ఆడియోను సృష్టించి ఉంటారని కేందప్రభుత్వ పరిధిలోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) అభిప్రాయపడింది. ఫేక్ న్యూస్‌ను ఎవరు ప్రచారం చేయొద్దని, అలాంటి న్యూస్‌ను ఫార్వర్డ్ చేసినా సరే చిక్కుల్లో పడే ప్రమాదం ఉందని పీఐబీ హెచ్చరించింది.

కందుల కొనుగోళ్లలో చేతివాటం

రైతులకు బురిడీ కొట్టిస్తున్న దళారులు

జడ్చర్ల,మార్చి 21(ఆర్ఎన్ఎ): ధనార్జనే ధ్యేయంగా బాదేపల్లి పత్తి మార్కెట్‌లోని కందుల కొనుగోలు కేంద్రాన్ని దళారులు వినియోగించుకుంటున్నారు. ఒక్కో రైతు పేరుతో గరిష్ఠం గా 25క్వింటాళ్ల కందులను విక్రయిస్తున్నారు. అందుకు గాను కేంద్రం నిర్వాహకులు క్వింటాలుకు రూ.300 నుంచి రూ.500 వరకు వసూలు చేస్తున్నారు. కేంద్రానికి వచ్చిన రైతుల వివరాలను నమోదు చేసే రిజిస్టర్‌ల నిర్వహణలోనూ అక్రమాలు ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. పత్తి మార్కెట్‌లోని కందుల కొనుగోలు కేం ద్రంలో జడ్చర్ల మండలంతోపాటు తిమ్మాజిపేట, మిడ్జిల్, ఊర్కొండ, నవాబ్‌పేట, భూత్పూర్, బాలానగర్, రాజాపూర్ తదితర మండలాల నుంచి రైతులు వస్తున్నారు. రైతులతోపాటు దళారులు సైతం ఈ కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారు. కేంద్రంలోని నిర్వాహకులతో కుమ్మక్కైన దళారులు, రైతుల పేరుతో కంద

కరోనా కట్టడికి పల్లె ప్రజల ప్రతిజ్ఞ

ఆదిలాబాద్, మార్చి 21: కరోనా వైరస్‌ను అడ్డుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు జనం సహకరిస్తున్నారు. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా కరోనాపై ప్రభుత్వం అవగాహణ కల్పిస్తున్న నేపథ్యంలో అదిలాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో కరోనా కట్టడికి నడుం బిగించారు. ముందు జాగ్రత్తే మనకు శ్రీ రామ రక్ష అని సీఎం కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఇచ్చోడ మండలం ముఖ్రె గ్రామంలో ఇంటింటికి తిరుగుతు కరొనా వైరస్ వ్యాప్తి పై అవగాహన మాస్కు పంపిణీ చేశారు అనంతరం అందరు కలిసి గ్రామంలోని పెళ్లి ,అఖండ హరినామ సప్తాహ రద్దు చెసారు.ఎవరూ ఇతర గ్రామానికి వెల్ల మని ప్రమాణం చేశారు గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గాడ్గె మినాక్షి , ఎంపీ టీసీ గాడ్గె సుభాష్ పాల్గొన్నారు

పుణెలో మహిళకు కరోనా పాజిటివ్

విదేశీ ప్రయాణికులు లేకున్నా వైరస్ సోకినట్లు గుర్తింపు

ముంబై,మార్చి21(ఆర్ఎన్ఎ): ఆ మహిళ విదేశాలకు వెళ్లలేదు. విదేశాల నుంచి ఆమె ఇంటికి కూడా ఎవరూ రాలేదు. కానీ ఆమెకు కరోనా పాజిటివ్ వచ్చింది. ఇప్పటి వరకు దేశంలో నమోదైన కరోనా కేసుల్లో ఒక్కటి కూడా ఇక్కడ నమోదైన కేసు కాదు. ఇతర దేశాల నుంచి వచ్చిన వారితో పాటు వారితో సన్నిహితంగా ఉన్న వారికి మాత్రమే కరోనా పాజిటివ్ వచ్చినట్లు వైద్యాధికారులు వెల్లడించారు. పుణెకు చెందిన ఓ 40 ఏళ్ల భారతి అనే మహిళ గొంతు నొప్పితో బాధపడుతోంది. దీంతో స్వైన్‌ఫ్లూ అని భావించిన ఆ మహిళ పుణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకుంది. ఆ పరీక్షల్లో ఆమెకు కరోనా పాజిటివ్ వచ్చినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. భారతి ఆస్పత్రిలోని ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా పుణె కలెక్టర్ నావల్ కిశోర్ రామ్ మాట్లాడుతూ.. ఈ కేసును తాము విచారిస్తున్నామని తెలిపారు. ఆమె విదేశాలకు వెళ్లలేదు. విదేశాల నుంచి ఎవరూ కూడా ఆమె నివాసానికి రాలేదు. అయినప్పటికీ ఆమెకు కరోనా పాజిటివ్ వచ్చింది. అయితే నవీ ముంబయిలో మార్చి 3న జరిగిన ఓ వివాహానికి ఆమె హాజరయ్యారు. ఇక్కడే విదేశీ ప్రయాణం చేసి ఉన్న వ్యక్తి ఉండొచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన

రెండు నామినేషన్లు తిరస్కరించిన అధికారులు

నిజామాబాద్,మార్చి20(ఆర్ఎన్ఎ): నిజామాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన పూర్తయ్యింది. రెండు నామినేషన్లు అధికారులు తిరస్కరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో టీఆర్ఎస్-కవిత, కాంగ్రెస్-సుభాష్‌రెడ్డి, బీజేపీ- లక్ష్మీనారాయణ, స్వతంత్రులు- మోహన్‌రెడ్డి, నరసింహారావు ఉన్నారు. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులోభాగంగా ఈ నెల 12న నోటిఫికేషన్ జారీ చేశారు. 19వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. ఏప్రిల్ 7న పోలింగ్ నిర్వహిస్తారు. 9న లెక్కింపు చేపట్టి, ఫలితాలు వెల్లడిస్తారు. ఇక్కడినుంచి టీఆర్ఎస్ తరపున ఎమ్మెల్సీగా ఎన్నికైన భూపతిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌లోకి వెళ్లారు. ఆయనపై టీఆర్ఎస్ ఫిర్యాదుతో మండలి అప్పటి చైర్మన్ స్వామిగౌడ్ అనర్హత వేటు వేశారు. దీంతో స్థానం ఖాళీ అయింది. నామినేషనల్ ఘటట్ం పూర్తి కావడంతో ఎన్ఇనకల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

రెండో పెళ్లి చేసుకున్న నటి అమలాపాల్

నెట్టింట్లో వైరల్‌గా మారిన పెళ్లి ఫోటోలు

ముంబై,మార్చి20(ఆర్ఎన్ఎ): తెలుగులో పలు సినిమాలతో ఆకట్టుకున్న నటి అమలా పాల్ రెండో పెలల్ఇ చేసుకుంది. ఆమె పెళ్లి ఫోటోలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. తొలుత డైరెక్టర్ విజయ్ ను పెళ్లి చేసుకొని ఆ తర్వాత విడాకులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సినిమాల ఫ్లైఫోకస్ చేసిన ఈ బ్యూటీ ..పంజాబీ కుర్రాడు భవీందర్ సింగ్ తో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నట్లు ఆ మధ్య వార్తలు వినిపించాయి. అవి వైరల్ అవుతూ ఉండగానే తాజాగా అతడిని రహస్యంగా పెళ్లి చేసుకొని షాక్ ఇచ్చింది. అమలాపాల్ పెళ్లి ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముంబైకి చెందిన భవ్నిందర్ సింగ్‌ను అమలాపాల్ పెళ్లాడారు. అయితే, వీరి ఎప్పుడు, ఎక్కడ జరిగింది అనే విషయంలో స్పష్టత లేదు. ఫొటోలు చూస్తుంటే ఉత్తరభారత సంప్రదాయం ప్రకారం పెళ్లి జరిగినట్టు అర్థమవుతోంది.

మాల్‌కు వెళ్లిన వ్యక్తికి కరోనా పాజిటివ్

ఆరా తీస్తున్న ఆరోగ్య శాఖ అధికారులు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ సోకిన ఓ వ్యక్తి హైదరాబాద్‌లోని పంజాగుట్ట నెక్ట్స్ గలేరియా మాల్‌కు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నెల 11న ఈ ఘటన జరిగిందని, ఆ రోజు మాల్‌కు వెళ్లిన ప్రజలంతా సెల్ఫ్-క్వారంటైన్‌లో ఉండాలని తెలంగాణ ఆరోగ్యశాఖ అధికారులు కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ కరోనా బాధితుడు, 11వ తేదీన పంజాగుట్ట మాల్‌ను సందర్శించాడు. కావున ఆ రోజు మాల్‌కు వెళ్లిన వారిలో కరోనా లక్షణాలు ఏమాత్రం కనిపించినా, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. కాగా, ఇంగ్లండ్ నుంచి రాష్ట్రానికి తిరిగొచ్చిన ఓ 18ఏళ్ల యువతికి చేసిన కరోనా పరీక్షల్లో పాజిటివ్ ఫలితాలు వచ్చినట్లు సమాచారం. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన ఆమె 17-18 తేదీల్లో క్వారంటైన్‌లో ఉండగా.. వాళ్ల ఇంటి డ్రైవర్, పనిమనిషి ఆ యువతిని కలిసినట్లు తెలుస్తోంది. వారు మిగతా కుటుంబస భ్యులను కూడా మామూలుగానే కలిశారట. దీంతో సదరు డ్రైవర్, పనిమనిషి ఎవరెవరిని కలిశారో వారందరికీ కరోనా పరీక్షలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. ఇళ్లలో పనివారికి కనీసం సోమవారం వరకు సెలవులివ్వాలని సూచిస్తున్నారు.

కరోనాపై సీఎంలతో ప్రధాని మోడీ చర్చ

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీఎం కెసిఆర్, ఈటెల

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): ప్రపంచవ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభిస్తోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కరోనా ప్రబలుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆరోగ్యశాఖ మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షకు తెలంగాణ సీఎం కేసీఆర్, ఆరోగ్యశాఖ మంత్రి ఈటెల రాజేందర్‌తో పాల్గొన్నారు. కోవిడ్ -19 నేపథ్యంలో సీఎంలకు ప్రధాని మోదీ పలు సూచనలు చేసినట్లు తెలుస్తోంది. లోకల్ ట్రాన్స్‌మిషన్‌ను అడ్డుకోవాలన్నారు. వీడియోకాన్ఫరెన్స్‌లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే, తమిళనాడు సీఎం పళనిస్వామి, పంజాబ్ సీఎం కెప్టెన్ అమరేందర్, కేరళ సీఎం విజయన్‌తో పాటు కేంద్ర పాలిత ప్రాంత గవర్నర్లు పాల్గొన్నారు. కాగా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 223 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా.. కరోనా వైరస్ కారణంగా ఐదుగురు మరణించారు.

కోవిడ్- 19 పై వార్తాకథనాల రచనలో సంయమనాన్ని పాటించాలి

-విలేకరులకు ప్రొ. కె. నాగేశ్వర్ సూచనలు

హైదరాబాద్, మార్చి 21: పత్రికలు టెలివిజన్ మాధ్యమాల లో పనిచేసే వారు కరోనావైరస్ (కోవిడ్- 19)కు సంబంధించిన వార్తా కథనాల ను ఇచ్చేటపుడు సామాజిక బాధ్యత తో మెలగాలని, స్వీయ సంఘావరోధాన్ని (సెల్ఫ్ క్వోరన్టీన్) పాటించడం వంటి జాగ్రత్తలను వీలయినంత వరకు పాటించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న ప్రొ. కె. నాగేశ్వర్ అన్నారు. ప్రజల లో కోవిడ్-19 పట్ల సరి అయిన అవగాహన ను కలిగించే కృషి లో భాగం గా కేంద్ర సమాచార, ప్రసార శాఖ కు చెందిన పత్రికా సమాచార కార్యాలయం (పి.ఐ.బి.) హైదరాబాద్ విభాగం ఆధ్వర్యం లో శుక్రవారం నాడిక్కడ హైదరాబాద్ లోని సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీస్ టవర్స్ లో జర్నలిస్టు చైతన్య సదస్సు ను నిర్వహించారు.

ఈ సందర్భం గా నాగేశ్వర్ మాట్లాడుతూ, ప్రస్తుతం కోవిడ్- 19 గా పేరు పెట్టిన నోవల్ కరోనావైరస్ రోజు రోజు కు ప్రబలుతున్న నేపథ్యం లో ప్రజలు వారంతట వారుగా సాటి సమాజం తో కలవకుండా విడి గా ఉండటాన్ని (క్వోరన్టీన్)ను అమలుపరచుకోవడం ఎంతయినా అభిలషణీయమన్నారు. దీని ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి ని నియంత్రించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే చేస్తున్న ప్రయత్నాల కు ప్రజల అండదండలు కూడా లభించి సత్ఫలితాలు వస్తాయేమో గమనించడానికి వీలు ఏర్పడుతుందని ఆయన చెప్పారు. పాత్రికేయులు ప్రజాహితం కోసం పని చేయాలని, అయితే ప్రజల కు హితం అయినది ఏది అనే విషయాన్ని దృష్టి లో పెట్టుకొని బేరీజు వేసుకోవడం మరింత ముఖ్యమని నాగేశ్వర్ అన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వార్తలు ఉండకూడదని ఆయన తన ప్రసంగం లో విజ్ఞప్తి చేశారు. పలు పదంతులు వివిధ సామాజిక మాధ్యమాల లో చక్కర్లు కొట్టే కాలం కాబట్టి, విలేకరులు వార్తాకథనాలను రిపోర్టు చేసేటపుడు ప్రజల కు ఏ సమాచారాన్ని చేరవేయడం మంచిది అన్నది గ్రహించాలని, సంబంధిత నిపుణులు ఒకరికి ముగ్గురిని అడిగి మరీ రూఢిపరచుకొన్న తరువాతనే ఆయా వార్తలను ఫైల్ చేయడం సమంజసమంటూ ఆయన హితవు పలికారు. జర్నలిస్టులు విధుల ను నిర్వహించే క్రమంలో సాధ్యమైనంతవరకు ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ, సమాచార-ప్రసార శాఖ ఎప్పటికప్పుడు జారీ చేస్తున్న సలహాల ను కూడా గమనిస్తూ, వాటి ని పాటించే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో సి.జి.ఒ. టవర్స్ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ మాన్వి మాట్లాడుతూ, ప్రతి ఒక్క వ్యక్తి రెండు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం తరచు గా వాటిని సబ్బు నీటి తో కడుగుకుంటూ ఉండడం గాని, లేదా ఆల్కహాల్ బేస్ డ్ హేండ్ శానిటైజర్ ను వాడుతూ ఉండడం గాని చేయాలని, వస్తువులను ముట్టుకున్న చేతులతో కళ్ల ను, ముక్కు ను తాకకూడదని, బయట సమూహాలలో కలసి ప్రయాణించేటపుడు ముఖాని కి మాస్క్ ను ధరించడమో, లేదా ముక్కు ను చేతి రుమాలు తో కప్పుకోవడం వంటి జాగ్రత్త లు తీసుకోవాలని గుర్తుకు తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి రోజూ వెల్లడిస్తున్న తాజా అడ్వయిజరీలు జాతి హితం కోసం ఉద్దేశించినవేనని తెలిపారు. సమాజం లో ఎవరికి వారు సెల్ఫ్ క్వోరన్టీన్ నియమాలను అనుసరించడం ద్వారా కోవిడ్-19 వ్యాప్తి నిరోధాని కి తోడ్పాటు ను అందించవచ్చన్నారు. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం మేలు, మాంసాన్ని బాగా ఉడికించి తినాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమం లో పి.ఐ.బి. డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్, పి.ఐ.బి. డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. రత్నాకర్, పి.ఐ.బి. మీడియా డ కమ్యూనికేశన్స్ ఆఫీసర్ శ్రీమతి గాయత్రి లతో పాటు వివిధ పత్రికలు, టీవీ చానల్స్ కు చెందిన విలేకరులు పాలుపంచుకొన్నారు.

తిరుమలలో మిగిలిపోయిన 2లక్షల లడ్డూలు

ఉద్యోగులకు ఉచితంగా పంపిణీ చేస్తున్న టిటిడి

తిరుపతి,మార్చి21(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల దర్శనాన్ని నిలిపివేయడంతో భారీగా లడ్డూల విక్రయం ఆగిపోయింది. దీంతో ఇప్పటికే తయారు చేసిన 2 లక్షలకు పైగా లడ్డూలు మిగిలిపోయాయి. ఈ లడ్డూలు పాడైపోయే అవకాశం ఉన్నందున టీటీడీ ఉద్యోగులకు ఉగాది కానుకగా ఈ లడ్డూలను పంపిణీ చేయాలని నిర్ణయించింది.

టీటీడీలో పని చేసే ఒక్కో ఉద్యోగికి ఉచితంగా 10 లడ్డూలను పంపిణీ చేస్తున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా లడ్డూ ప్రసాదం పంపిణీ చేస్తున్నారు .ఈ నెల 19వ తేదీ సాయంత్రం నుంచి తిరుమలకు భక్తులను అనుమతించడం లేదు.

కొండ పైనున్న భక్తుల దర్శనం ముగిసిన తర్వాత అందరిని కిందకు పంపించారు. 19వ తేదీ రోజే కింద నుంచి పైకి వాహనాలను అనుమతించలేదు. కేవలం భక్తులకు దర్శనాలు మాత్రమే నిలిపివేస్తున్నామని, ఆలయం తెరిచి ఉంటుందని అర్చకులు స్పష్టం చేశారు. తిరుమల కొండపైకి భక్తులను, వాహనాలను అనుమతించక పోవడంతో నిర్మానుష్యంగా మారింది. రోజుకు లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే కొండ.. బోసిపోయింది. గోవిందా గోవిందా నామస్మరణలతో మార్మోగే ఏడు కొండలు నిశ్శబ్ద వాతావరణంలోకి వెళ్లాయి. కేవలం అర్చకులు, ఉద్యోగులు మాత్రమే కొండపై ఉన్నారు. శ్రీవారి సేవలో అర్చకులు మాత్రమే పాల్గొంటున్నారు.

కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం

ఉరుములు, మెరుపులతో ఓ మోస్తరు వర్షాలు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): పశ్చిమ విదర్భ నుంచి దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా ఇంటీరియర్ ఒరిస్సా వరకు 0.9 కి.మీల ఎత్తు వద్ద ఉపరితల ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్‌కర్నూల్, మెదక్, హైదరాబాద్, సిద్దిపేట, వరంగల్-పట్టణ, వరంగల్- గ్రామీణం, రంగారెడ్డి, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని, ఆదివారం ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా కొన్ని జిల్లాలో వర్షం కురవగా, మరికొన్ని జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రంగారెడ్డి జిల్లా (అబ్దుల్లాపూర్‌మెట్)లో 74.3 మిల్లీ మీటర్లు, యాదాద్రి భువనగిరి 53.5, నల్లగొండ 47, హైదరాబాద్ 45.8, సూర్యాపేట 42, వరంగల్ రూరల్ 39.3, మేడ్చల్ మల్కాజిగిరి 28.5, జనగాం జిల్లాలో 26.3 మిల్లీ మీటర్ల వర్షపాతం శుక్రవారం నమోదయ్యిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల సాధారణ పగటి ఉష్ణోగ్రతలు ఈ విధంగా నమోదయ్యాయి. వనపర్తి 39.9 డిగ్రీలు, ఖమ్మం 38.8, జోగులాంభ గద్వాల్ 38.8, రంగారెడ్డి 38.8, నాగర్‌కర్నూల్ 38.8, నిర్మల్ 38.6, వికారాబాద్ 38.4, రాజన్న సిరిసిల్ల 38.4, ఆదిలాబాద్ 38.2, సూర్యాపేట 38.2, హైదరాబాద్ 38.2 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదయినట్టు వాతావరణ శాఖ తెలిపింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో 1.5 కి.మీల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక నుంచి దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక మీదుగా దక్షిణ తమిళనాడు వరకు 0.9 కి.మీల ఎత్తు వద్ద ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

జైళ్లలో ములాఖత్‌లు బంద్

లక్నో,మార్చి21(ఆర్ఎన్ఎ): కొవిడ్-19 వైరస్ విస్తరణ శరవేగంగా విస్తరిస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా గజియాబాద్ జైలు అధికారులు ములాఖత్‌లపై నిషేధం విధించారు. మార్చి 21 నుంచి 31వ తేదీ వరకు గజియాబాద్ జైల్లోని ఖైదీల కుటుంబ సభ్యులెవరూ ములాఖత్ కోసం రావద్దని అధికారులు సూచించారు. మరోవైపు గజియాబాద్ మెజిస్ట్రేట్ అజయ్ శంకర్ పాండే కూడా అధికారులకు కరోనా నియంత్రణ కోసం కీలక ఆదేశాలు జారీచేశారు. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని గజియాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ, గజియాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు ఇతర విభాగాల అధికారులకు సూచించారు. ఇప్పటికే యూపీ ఆరోగ్యశాఖ సైతం మార్చి 31న వరకు విద్యాసంస్థలు, కల్చరల్ సెంటర్లు, సినిమా థియేటర్లు, స్విమ్మింగ్ పూల్‌లు మూసేయాలని సూచించింది. యూపీలో ఇప్పటివరకు 23 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వారిలో 9 మంది పూర్తిగా కోలుకుని డిశ్చార్జి కాగా, మరో 14 మంది ఐసోలేషన్ సెంటర్లలో చికిత్స పొందుతున్నారు.

హిమాచల్‌లో పర్యాటకులు వెనక్కి

కరోనా నేపథ్యంలో అనుమతి లేదన్న అధికారులు

మండి,మార్చి21(ఆర్ఎన్ఎ): నేపాల్, ఇజ్రాయేల్ దేశాలతో పాటు కేరళ నుంచి వచ్చిన 35 మంది పర్యాటకులను హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం వెనక్కి పంపించేసింది. కరోనా వైరస్ మహమ్మారిని కట్టడి చేయడంలో భాగంగా రాష్ట్రంలోకి టూరిస్టుల రాకను నిలిపివేసినట్టు అధికారులు వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన టూరిస్టులందరినీ వెనక్కి పంపేశామనీ.. వారంతా ప్రస్తుతం తిరుగుప్రయాణ మార్గంలో ఉన్నారని మండి జిల్లా అధికారులు పేర్కొన్నారు. నేపాల్ నుంచి 20 మంది, కేరళ నుంచి ఐదుగురు, మరికొన్ని దేశాల నుంచి ఆరుగురు ఇవాళ ప్రత్యేక బస్సుల్లో వచ్చారు. అధికారులు, పోలీసుల సాయంతో వారిని తనిఖీ చేసి వెనక్కి పంపించామని పేర్కొన్నారు. ఇప్పటికే కొందరిని సిమ్లా నుంచి మందిని వెనక్కి పంపినట్టు ఆయన వెల్లడించారు. కోవిడ్-19 వ్యాప్తిని అరికట్టేందుకు ఈ నెల 14 నుంచి 31 వరకు రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్లే స్కూళ్లను మూసివేసినట్టు చౌహాన్ పేర్కొన్నారు. కాగా నిన్న కంగ్రా జిల్లాలో? మరో రెండు కొత్త కోవిడ్-19 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా కరోనా సోకిన వారి సంఖ్య 275కు చేరుకుంది.

తిరుమలలో ధన్వంతరి మహాయాగం

కరోనా నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహణ ప్రకటించిన టిటిడి అధికారులు

తిరుమల,మార్చి21(ఆర్ఎన్ఎ): ప్రపంచంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఈ నెల 26 నుంచి 28 వరకు ధన్వంతరి మహాయాగం నిర్వహించనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. తిరుమలలోని ధర్మగిరి వేద పాఠశాలలో శ్రీనివాస శాంత్యోత్సవ సహిత ధన్వంతరి మహాయాగం జరపనున్నట్టు టీటీడీ అధికారులు తెలిపారు. చైనాలో పుట్టిన కరోనా వైరస్‌తో ప్రపంచం భయభ్రాంతులకు గురవుతోందన్నారు. శ్రీమహావిష్ణువు రూపాలలో సర్వరోగాలను నయం చేసే ధన్వంతరి రూపం ఒకటని, ఈ యాగం నిర్వహించడం వల్ల మానవాళికి నష్టం కలిగించే వ్యాధులు నయమవుతాయని పేర్కొన్నారు. విశాఖ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి, మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామి ఆధ్వర్యంలో ఈ యాగం నిర్వహిస్తామని చెప్పారు. కాగా, కరోనా వైరస్ నేపథ్యంలో తిరుమలలో భక్తుల దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఇకపోతే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో శనివారం నుంచి ప్రారంభం కానున్న హోమాలు, పారాయణాలు యథావిధిగా జరుగుతాయని ఆలయ ఈవో సురేష్‌బాబు తెలిపారు. కరోనా నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం నుంచి భక్తులను అనుమతించడం లేదన్నారు. అమ్మవారికి నిత్య కైంకర్యాలు జరుగుతాయని చెప్పారు. దూరప్రాంతాల నుంచి వచ్చేవారు ఇందుకు సహకరించాలన్నారు. తిరిగి అమ్మవారి దర్శన తేదీలను త్వరలో ప్రకటిస్తామన్నారు. కరోనా వ్యాప్తిని కట్టడి చేయడంలో భాగంగా చిత్తూరు జిల్లాలోని కాణిపాకం ఆయలంలో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఏపీ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం, అనుబంధ దేవాలయాల దర్శనం నిలిపివేసినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి దేముళ్ళు తెలిపారు. తిరిగి భక్తులను దర్శనానికి అనుమతిచ్చే తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. స్వామివారికి జరిగే నిర్ణీత కాల పూజలు, సర్కారీ సేవలు, యథావిధిగా, శాస్త్రోక్తముగా దేవస్థానం నిర్వహిస్తుందని చెప్పారు. భక్తులు ఇందుకు సహకరించాలని కోరారు. తూర్పుగోదావరి జిల్లాలో తిరుమలగా భాసిల్లే వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఏడు శనివారాల ప్రదక్షిణలు, దర్శనాలను ఆలయ నిర్వాహకులు నిలిపివేశారు. కరోనా నేపథ్యంలో మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన ఏడుపాయాల వనదుర్గ మాత ఆలయం శుక్రవారం నుంచి మార్చి 31వరకు మూసివేశారు. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో భక్తుల దర్శనాలను మార్చి 31వరకు నిలిపివేస్తున్నట్టు ఆలయ ఈఓ తెలిపారు. హోసందీశ్వర స్వామి ఆలయంలో దేవాదాయశాఖ ఆదేశాల మేరకు వేదపండితులు మహా మృత్యుంజయ యాగం చేపట్టారు. నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాపరమేశ్వరి ఆలయంలో ఈ నెల 20 నుంచి 31వరకు అంతరాలయ దర్శనం రద్దు చేశారు. అమ్మవారి నిత్య కైంకర్య సేవలు కొనసాగనున్నట్టు అర్చకులు తెలిపారు. కరోనా నేపథ్యంలో మెదక్‌లోని సీఎస్ఐ చర్చికి భక్తులు రావద్దని బిషప్ సల్మాన్ రాజ్ సూచించారు.

జనతా కర్ఫ్యూకు మద్దతుగా నేడు తెలంగాణ వైన్స్ బంద్

హైదరాబాద్, మార్చి 21: జనతా కర్ఫ్యూకు మద్దతుగా రేపు తెలంగాణ వైన్ షాపులు బంద్ పాటించనున్నాయి. ఇంతకుముందెన్నడూ ఎరుగని విపత్తును కరోనా రూపంలో ప్రపంచం ఎదుర్కొంటోందని.. కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు భారతీయులు సిద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతినుద్దేశించి పేర్కొన్న విషయం తెలిసిందే. రేపు దేశవ్యాప్తంగా ప్రజలందరూ జనతా కర్ఫ్యూ పేరుతో స్వీయ నిర్బంధం విధించుకోవాలని కోరారు. అందరూ ఇండ్లకే పరిమితం కావాలని సూచించారు. రేపు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలంతా ఇండ్లకే పరిమితం కావాలని కోరారు. అత్యవసర సేవల సిబ్బందికి మాత్రం మినహాయింపు ఇచ్చారు. ఈ జనతా కర్ఫ్యూకు తెలంగాణ వైన్ డీలర్లు స్వచ్ఛందంగా తమ మద్దతును ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మద్యం దుకాణాలను రేపు మూసివేస్తున్నట్లు తెలంగాణ వైన్స్ డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు డి.వెంకటేశ్వర రావు ప్రకటించారు. మొత్తం 2,400 వైన్ షాపులు రేపు బంద్ పాటించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 700 బార్ షాపులు బంద్ అయినట్లు ఆయన పేర్కొన్నారు.

కులవృత్తులకు మేలుచేయడమే లక్ష్యం

గొర్రెల పంపిణీతో మారనున్న స్థితిగతులు

హైదరాబాద్,మార్చి21(ఆర్ఎన్ఎ): తెలంగాణలోని నాలుగు లక్షల మంది యాదవులకు 84 లక్షల గొర్రెలను పంపిణీ చేస్తే వాటి ఉత్పత్తి ఇనుమడించడంతో పాటు ,రాష్ట్ర ఆహార అవసరాలు తీర్చుకోవడంతోపాటు ఎగుమతులు సాగించవచ్చని తెలంగాణ గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం నాయకుడు రాజూ యాదవ్ అన్నారు. సాగునీటి పథకాలు పూర్తయితే అదనంగా కోటి ఎకరాలలో బంగారు పంటలు పండుతాయి. బెస్త, ముదిరాజ్ కులస్తులు కోట్లాది రూపాయల విలువయ్యే చేపలను ఉత్పత్తి చేయగలుగుతాయన్నారు. ఎంబీసీలు, షెడ్యూల్డు కులాలు, తెగలతోసహా ప్రతి సామాజికవర్గం ఉత్పత్తి, నైపుణ్యాలలో ఎవరికి వారే సాటి. అందుకే ఈ అన్నివర్గాల ఎదుగుదలకూ బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. కానీ దీనిని జీర్ణించుకోని కాంగ్రెస్ విమర్శలు చేస్తోందన్నారు. ఆర్థికంగా పేదరికం ఆవరించిన శ్రమజీవులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ విశ్వసిస్తున్నారు. గ్రామీణులను, పేదలను సమాజానికి భారంగా కాకుండా, ఉన్నతమైన మానవ వనరుగా, శక్తిమంతమైన మానవులుగా చూడాలనే